ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఏప్రిల్ 26, 2026 | సంపుటి - 22 | సంచిక 208 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్
- అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ సంతకం
- త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల

▸▸వివరాలు2లో..



**హైదరాబాద్, నినాదం:** గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది.



## ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

- ఇండియాలోనే తొలి ప్రైవేటు రాకెట్‌గా రికార్డు
- జెండా ఊపి ప్రారంభించిన సిఎం రేవంత్
- హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా..

2

**హైదరాబాద్,ఏప్రిల్25(నినాదం):** హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్`1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్`క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్`1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు.

### తెలంగాణలో నేటి నుంచి

## సెల్ఫ్ ఎన్యూమరేషన్

- వెబ్‌సైట్ ద్వారా వివరాలు అందచేసే అవకాశం
- కులగణనతో పాటు జనగణన ఈసారి ప్రత్యేకం
- జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హోళికెరి

2



### బీఆర్ఎస్ వదిలేసిన ప్రాజెక్టులను

## పూర్తి చేస్తున్నాం



- ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- 27న రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు
- ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 25(నినాదం):** బీఆరఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

▸▸తరువాయి2లో..

## ఖచ్చితంగా సీఎం అవుతా

### అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా

### పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత

- ఆమె సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం
- తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

- గన్‌పార్క్ వద్ద అమరులకు కవిత నివాళి • తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు • తెలంగాణ కోసం పోరాడిన వారంతా మోసపోయారు • మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం • పాలమూరు రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- గుంటనక్కలు, తోడేళ్ల మధ్య కెసిఆర్ బందీ
- మన మనిషి కాదు...మర మనిషిగా మారిన కెసిఆర్
- గుంటనక్కలు, తోడేళ్ల మధ్య బందీగా కెసిఆర్ • బిఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది • టిఆర్ఎస్ అధినేత్రి కవిత విమర్శలు
- రాష్ట్రంలో కర్కోటకుడి పాలన • గురుకులాల్లో పిల్లలు చనిపోతున్న పట్టింపేదీ • సిఎం రేవంత్ పాలనపై విమర్శలు

6 వివరాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 25 (నినాదం):** రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆరఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగ్రుతి కార్యకర్తలు తెలంగాణ సాంస్క తిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు.



తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తాను ఖచ్చితంగా ముఖ్యమంతి అవుతనని కవిత పేర్కొన్నారు. తెలంగాణ అమరులకు నివాళులర్పించిన అనంతం ఈ ప్రతినబూనారు.

### మరో 47మంది అజ్ఞాత

## మావోల లొంగుబాటు

- గణపతి తదితరులు ఇంకా అజ్ఞతంలోనే..
- తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి





2

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు.

### మే9న ప్రధాని

## మోడీ పర్యటన


- రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు
- సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో సభకు అవకాశం

**హైదరాబాద్, నినాదం:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది.



2

### మెట్రో ఛైర్మన్‌గా సిఎస్ రామకృష్ణరావు



**హైదరాబాద్, నినాదం:** హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ భాగస్వామ్య సంస్థ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్న వాటాలన్నీ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏప్రిల్ 30వ తేదీలోగా సుమారు రూ.15 వేల కోట్ల డీల్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

2

## ఆర్టీసిని బలోపేతం చేస్తాం

- సమ్మె సమయంలో కార్మికులతో చర్చించి పరిష్కరించాం
- ప్రజాప్రతినిధులతో జూమ్ కాల్‌లో చర్చించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు.

2



- ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్
- కార్మికులతో చర్చించి పరిష్కరించిన ఘనత కాంగ్రెస్‌ది
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

## కేజ్రీవాల్ విధానాలు నచ్చకే పార్టీని వీడాం



- ఎంపి రాఘవ్ చద్దా మరోమారు వెల్లడి • అవినీతిలో కూరుకుపోయిన కేజ్రీవాల్ • అందుకే పార్టీని వీడాల్సి వచ్చింది
- ఎంపీ స్వాతి మాలీవాల్ తీవ్ర విమర్శలు
- ఆప్ సరైన రీతిలో నడవకనే ఈ దుస్థితి • ఎంపిలు పార్టీ వీడడంపై అన్నాహజారే స్పందన

2

### కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

తెలంగాణలో వచ్చేది బీజేపీయే

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



▸▸వివరాలు2లో..

### టిఆరఎస్ ఆవిర్భావంతో

## బిఆర్ఎస్‌కు షాక్

### తమ బ్రాండ్ పోవడంతో నేతల్లో ఆందోళన

**హైదరాబాద్, నినాదం:** కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేనగా అంటే టిఆరఎస్‌గా ప్రకటించారు. పార్టీ పేరు బిఆరఎస్‌కు షాక్‌కు గురి చేసింది. ఈ పార్టీ పేరు బీఆరఎస్‌ను బిగ్ షాక్‌కు గురి చేసింది. బిఆరఎస్‌ను మళ్లీ టిఆరఎస్‌గా మార్చే ఆలోచన ఉందని ఇటీవలే ఓ సందర్భంలో కెటిఆర్ అన్నారు. ఇప్పుడు టిఆరఎస్ ఆవిర్భావంతో వారికి షాక్ తగిలినట్లు అయ్యింది. అంతే గాకుండా తండ్రిని, అన్నను ఆమె టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఫాంహౌస్ వీడి కేసీఆర్ బయటకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నా.

2



## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

## తెలంగాణలో నేటి నుంచి సెల్ఫ్‌`ఎన్యుమరేషన్

**హైదరాబాద్ :**

జనగణన`2027లో భాగంగా తెలంగాణలో ఈ నెల 26 నుంచి సెల్ఫ్`ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హోళికెరి తెలిపారు. సెల్ఫ్`ఎన్యుమరేషన్ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమె వీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జనగణన ఇది అని పేర్కొన్నారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న తొలి జనగణన కూడా ఇదేనని తెలిపారు. జనాభా లెక్కల సేకరణ వివరాలను ఆమె వీడియాకు వివరించారు. స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి కులగణన జరుగుతుండటం కూడా ఈసారి జనగణనలో ప్రత్యేకమని వివరించారు. ముఖ్యంగా మొదటిసారిగా జనగణన ప్రక్రియలో ఈసారి సెల్ఫ్`ఎన్యుమరేషన్ ప్రక్రియ పాటిస్తున్నామని.. ప్రజలు నేరుగా జనగణనలో పాల్గొనేందుకు ఇది ఒక మంచి అవకాశమని ఆమె చెప్పారు. వెబ్ పోర్టల్ ద్వారా స్వచ్ఛందంగా జనగణనకు తమ వివరాలను అందించవచ్చని తెలిపారు. సెల్ఫ్`ఎన్యుమరేషన్ అనేది తప్పనిసరి కాదని.. కేవలం ప్రజలకు ఒక సౌలభ్యం మాత్రమేనన్నారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటినీ లెక్కిస్తామని భారతీ హోళికెరి అన్నారు. ఆస్పత్రి, బడి, గుడి, గుడిసె, అద్దెభవనం ఇలా ఏదైనా జనగణన జరుగుతుందన్నారు. ' భవనంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. 2027 ఫిబ్రవరిలో రెండో దశ మొదలయ్యేలోగా అంతా సిద్ధం చేస్తాం. రెండో దశలో 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారం సేకరిస్తాం. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తాం. మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కు చేస్తారు. ప్రతి భవనంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయనేది మార్కు చేస్తారని ఆమె పేర్కొన్నారు.

## టిఆరఎస్ ఆవిర్భావంతో బిఆర్ఎస్‌కు షాక్

కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?. అధికారం వచ్చాక ఆయన మమకారం కోల్పోయారు. మారిన మరబొమ్మ కేసీఆర్. మాటల మనిషి, మర మనిషి, మారిన మనిషి కేసీఆర్. ఎక్కడ కష్టం వచ్చినా ఆ సారు రారు. గుంట నక్కల, తోడేళ్ల చేతిలో బందీ అయిన మనిషి. అదే మన కేసీఆర్ అయితే పాలమగ్గు రు దగ్గర కుర్చీ వేసుకుని మరీ పనులు పూర్తి చేసేవారు. కేసీఆర్ మారతారేమో అని చూశా. ఇళ్లు, భూములు అమ్ముకుని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ఏం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మీద కర్రలతో దాడులు చేసిన వారికి పదవులు ఇచ్చారు. ఉద్యమకారులకి మర్యాద ఇచ్చారా?. కేసీఆర్ మారిపోయారు కాబట్టే నేను యుద్ధం చేస్తున్నా. మనకు ప్రాణాలు అడ్డంపెట్టి పోరాడే సైన్యం కావాలి. నేను ఏం తప్పు చేశానని నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాళేశ్వరం మీద మాట్లాడితే సస్పెండ్ చేస్తారా?. అవినీతి చేసిన పందికొక్కులని కేసీఆర్ పక్కన పెట్టుకున్నారు అంటూ విమర్శలు గుప్పించారు.


## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

హైదరాబాద్ : కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆరఎస్.. ఇప్పుడు బీఆరఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆరఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆరఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరపున కేంద్రానికి లేఖ రాశాం. మందు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె`47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ□Sజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ భారీ లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## మే9న ప్రధాని మోడీ పర్యటన



అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం. రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

# ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1



ప్రీ ఫైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేటు రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేటు కమర్షియల్ రాకెట్ విక్రమ్`1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేటు రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్`1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేటు కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్`ఫైబర్ బాడీ రాకెట్. కార్బన్ ఫైబర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300`480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్`1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

# బీఆర్ఎస్ అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం




ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

# ఆర్టీసిని బలోపేతం చేస్తాం

శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు. అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆరఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సర్వీసు నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని ప్రస్తావించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఆర్టీసీ ఒక లైఫ్ లైన్‌లా పనిచేస్తోందని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

### ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

బీఆరఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కేసీఆర్‌దని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి బీఆరఎస్ నేతలకు ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కార్మికులతో సామరస్య పూర్వంకంగా చర్చలు జరిపి, సమస్యలను పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమని పేర్కొన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన వీడియా ప్రతినిధుల సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. '2028లో మెజార్టీ మైనారిటీ మెంబెర్స్‌కి టికెట్స్ ఇస్తాం. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలి. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మకమైన పార్టీ. అమలు కానీ హామీలు ఇచ్చి మోదీ అధికారంలోకి వచ్చారు. అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయి. మోదీ ప్రభుత్వంలో పేదవారు పేదవారిగానే ఉన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమగ్రంగా చదివారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగుతోంది. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి.. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని ఇర్ఫాన్ అలీకి సూచించాం' అని తెలిపారు.

## మెట్రో ఛైర్మన్‌గా సిఎస్ రామకృష్ణరావు

దీంతో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానుంది. ఈ మార్పుల నేపథ్యంలో మెట్రో రైల్ బోర్డులో కీలక నియామకాలు కూడా జరిగాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును బోర్డు చైర్మన్‌గా నియమించింది. మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాగనున్నారు. అలాగే బోర్డు డైరెక్టర్లుగా జయేశ్ రంజన్, వికాస్ రాజ్, ఫై నాన్స్ సెక్రటరీ సుల్తానియా, అలాగే శివధర్ రెడ్డిని తెలంగాణ సర్కార్ నియమించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణ, విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానున్నాయి. షేర్ అలాట్‌మెంట్‌కు కూడా ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.

## సిఎం రేవంత్‌తో పోలీస్ అధికారుల భేటీ

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో సీనియర్ పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్ లు కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీరికి డిజిలుగా ప్రమోషన్లు ఇచ్చింది. దీంతో వీరు సిఎం కలిసారు.

# ఎపిలో పలు చోట్ల పెట్రోల్ బంకుల్లో నో స్టాక్

**బారులు తీరిన వాహనదారులు - పెట్రోల్, జీజిల్ కోసం అగచాట్లు**

అమరావతి, : ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాల్లో అనేక పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక' బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో ఇంధనం కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని సమాచారం. పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తిగా అయిపోవడంతో వాహనదారులు బంకుల వద్ద నిరాశగా వెనుదిరుగుతున్నారు. కొన్నిచోట్ల బంక్ సిబ్బందితో వాహనదారుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా ఆయిల్ కంపెనీలు అప్పు ప్రతిపాదికన ఇంధన సరఫరాను నిలిపివేయడమేనని తెలుస్తోంది. పెండింగ్ బకాయిలు చెల్లించిన తర్వాతే సరఫరా పునరుద్ధరిస్తామని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేసినట్లు సమాచారం. పాత బకాయిల చెల్లింపుల్లో జాప్యం కారణంగా ఈ సంక్షోభం ఏర్పడిందని తెలుస్తోంది. ఇక నష్టాలు, పరిశ్రమల్లో వినియోగం తగ్గుదల కూడా సరఫరాపై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. కొండపల్లి పారిశ్రామిక వాడ సమీపంలో భారీ సంఖ్యలో ట్యాంకర్లు నిలిచిపోయాయి. ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద వందల సంఖ్యలో ట్యాంకర్లు స్టాండ్‌స్టిల్‌లో ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు కూడా సరఫరా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. దీంతో రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంధన సంక్షోభంపై నిన్న విజయవాడలో సివిల్ సప్లైస్ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, ఏపీ పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ సంయుక్త సమావేశం నిర్వహించారు. చర్చలు సఫలమయ్యాయని, నిరంతర సరఫరా కొనసాగుతుందని ఆయిల్ కంపెనీలు తెలిపినట్లు డీలర్స్ అసోసియేషన్ పేర్కొంది. అయితే సమావేశం తర్వాత కూడా పలు బంకుల వద్ద 'నో స్టాక' బోర్డులు కనిపిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. సమస్యను వెంటనే పరిష్కరించి సాధారణ సరఫరా పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## హైకోర్టు సిజెగా జస్టిస్ లీసా గిల్

**లోక్‌భవన్లఓ ప్రమాణం చేయించిన గవర్నర్**

**అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు**

అమరావతి : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్.. ఆమెతో ప్రమాణం చేయించారు. జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండీగఢ్. అక్కడ కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో పాఠశాల విద్య, ప్రభుత్వ మహిళా కాలేజీలో హ్యుమానిటీస్‌లో డిగ్రీ చదివారు. పంజాబ్ య నివర్సిటీలో ఎలఎల్‌బీ, ఎలఎలఎం పూర్తిచేశారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదుచేసుకొని పంజాబ్`హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. సివిల్, క్రిమినల్, రెవెన్యూ, రాజ్యాంగపరమైన కేసుల ద్వారా అన్ని రంగాల్లో అనుభవం గడించారు. సుదీర్ఘకాలం చండీగఢ్‌కు, పలు ప్రభుత్వరంగ బోర్డులకు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు.

# కేజ్రీవాల్ విధానాలు నచ్చకే పార్టీని వీడాం

**న్యూఢిల్లీ, నినాదం:**

భాజపాలో చేరిన ఎంపీ రాఘవ్ చడ్డా ఆమ్ ఆద్మీపార్టీని వీడటంపై మరోసారి స్పందించారు. తనతో పాటు మరో ఆరుగురు ఎంపీలు భయంతో పార్టీని వీడలేదని, కేజ్రీవాల్ విధానాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం ఆ పార్టీ సరైన మార్గంలో వెళ్లడం లేదని ఆరోపించారు. అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలు, నేతలు పార్టీని వీడారు. మరికొందరు విడిచిపెట్టే ప్రక్రియలో ఉన్నారు. అందులో ఉండటానికీ ఎవరూ ఇష్టపడటం లేదు. భయం వల్ల పార్టీని వీడలేదు. నిరాశ, నిస్పృహ, అసహ్యం వల్లే బయటకు వచ్చాం. శీష్ మహల్ కారణంగా ఆమఆద్మీ ప్రతిష్ఠ దెబ్బతింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి ప్రధాన కారణం అదే. ఎన్నికలు జరిగి ఏడాది లోపే శీష్ మహల్ పార్ట్ 2 వచ్చేసింది' అని రాఘవ్ చద్దా విమర్శించారు. అవినీతిపరులు, రాజీపడిన వారి చేతుల్లోకి ఆ పార్టీ వెళ్లిపోయిందని ఇటీవల బయటకు వచ్చిన ఎంపీలందరూ భావిస్తున్నట్లు చెప్పారు. దేశం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ పార్టీ పనిచేస్తోందని రాఘవ్ అంతకుముందు ఆరోపించారు. తాను వారి నేరాల్లో భాగం కావాలని అనుకోవడం లేదని, సరైన పార్టీలో ఉన్న భావన తనలో లేదన్నారు.

### అవినీతిలో కూరుకు పోయిన కేజ్రీవాల్

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై ఎంపీ స్వాతి మాలీవాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించినప్పుడు నిజాయితీగా ఉన్న కేజ్రీవాల్ అధికారంలోకి వచ్చాక అవినీతిలో కూరుకుపోయారని ఆరోపించారు. 2011లో దిల్లీలో తాము అవినీతి వ్యతిరేక ఉద్యమం చేపట్టిన సమయంలో.. ఆయన చిరిగిన దుస్తులు వేసుకునేవారని..రెండు రూపాయల పెన్ను వాడుతూ.. పూర్తిగా పాడుబడిన కారులో తిరిగేవారని గుర్తుచేశారు. దేశంలోని వ్యవస్థల్లో మార్పు తెస్తారనే నమ్మకంతో తామంతా కేజ్రీవాల్ వెనుక నడిచామన్నారు. అయితే సీఎంగా అధికారంలోకి వచ్చిన తర్వాత.. రూ.100 కోట్లతో విలాసవంతమైన ఇల్లు కట్టుకున్నారని దుయ్యబట్టారు. పార్టీని వీడినందుకు అందరూ తమను ద్రోహులుగా భావిస్తున్నారని..కానీ అసలైన ప్రజా ద్రోహి కేజ్రీవాలేనని ఆమె మండిపడ్డారు. 2006 నుంచి తాను అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి పని చేశానని.. ప్రతి ఉద్యమంలోనూ ఆయనకు మద్దతిచ్చానని తెలిపారు. అయినప్పటికీ కేజ్రీవాల్ నివాసంలోనే ఆయన వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌తో తనను తీవ్రంగా కొట్టించారన్నారు. దిల్లీలో ఆప్ ఓటమి తర్వాత వారి అవినీతి పంజాబ్‌కు పాకిందన్నారు. తాను ఎవరి బలవంతం మీదనో భాజపాలో చేరలేదని.. ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న నమ్మకంతోనే చేరానని స్పష్టం చేశారు.






### ఆప్ సరైన రీతిలో నడవకనే ఈ దుస్థితి

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాఘవ్ చద్దాతో పాటు మరో ఆరు మంది రాజ్యసభ ఎంపీలు ఆ పార్టీని వీడిన విషయం తెలిసిందే. ఆప్‌కు గుడ్‌బై చెప్పిన ఆ ఎంపీలు బీజేపీలో చేరారు. అయితే ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త హన్నా హజారా మాట్లాడారు. ఒకవేళ ఆమ్ ఆద్మీ పార్టీ సరైన మార్గంలో పయనిస్తే, బహుశా రాఘవ్ చద్దాతో పాటు ఇతర ఎంపీలు కూడా పార్టీని వీడేవారు కాదు అని అన్నాహజారే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ హక్కు ఉంటుందని, బహుశా ఆ ఎంపీలు ఏదైనా సమస్యను ఎదుర్కొని ఉంటారని, అందుకే వాళ్లు పార్టీ వీడినట్లు తెలుస్తోందన్నారు. మహారాష్ట్రలోని అహల్యనగర్ జిల్లాలో రిపోర్టర్లతో అన్నాహజారే మాట్లారు. అన్నాహజారేతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యనేత కేజ్రీవాల్ అవినీతి ఉద్యమం సాగించిన విషయం తెలిసిందే. ఆప్ రాజ్యసభ ఎంపీలు రాఘవ్ చద్దా, సందీప్ పఠాక్.. ఢిల్లీలో శుక్రవారం వి డియా సమావేశం నిర్వహించి.. ఆ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. ఆప్ రాజ్యసభ సభ్యుల్లో మ డో వంతు పార్టీని వీడుతున్నట్లు చద్దా తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీలో నాయకత్వ లోపం తలెత్తిందని, ఒకవేళ ఆ పార్టీ కనుక సరైన మార్గంలో పయనిస్తే, బహుశా వాళ్లు పార్టీని వదిలి వెళ్లేవారు కాదని అన్నాహజారే అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఖరి మహిళా వ్యతిరేకం

**మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడమే నిదర్శనం**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి**




**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం):** కాంగ్రెస్ పార్టీ వైఖరి మహిళలకు పూర్తి వ్యతిరేకమని మహిళా రిజర్వేషన్ బిల్లు అడ్డుకోవడంతోనే స్పష్టమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, హనుమకొండ రాంనగర్ కార్పొరేటర్ చాడ స్వాతి, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ గండి కొడుతుందని పేర్కొన్నారు. ?దేశ రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 'మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు-2026'ను కాంగ్రెస్ అడ్డుకోవడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. లోక్‌సభలో కాంగ్రెస్ అడ్డుకున్నది కేవలం ఒక బిల్లును మాత్రమే కాదని, కోట్లాది మంది ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని మరియు రాజకీయ భవిష్యత్తును అని ధ్వజమెత్తారు.?2029 సాధారణ ఎన్నికల నాటికే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలనే దృఢ సంకల్పంతో కేంద్రం అడుగులు వేస్తుంటే, రాజకీయ లబ్ధి కోసం, క్రెడిట్ రాకూడదనే అహంకారంతో విపక్షాలు దీనిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. మహిళా శక్తి వందన అధినియం బిల్లుపై కాంగ్రెస్ కూటమి తీరు చూస్తుంటే అది 'మహిళా వ్యతిరేక కూటమి' అని స్పష్టమవుతోందని అన్నారు. ?మహిళలే తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ?చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించే ఈ చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకున్న కాంగ్రెస్, వారి మిత్రపక్షాలకు రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన సమాధానం చెబుతుందని హెచ్చరించారు. మహిళల గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, రాష్ట్ర నాయకులు బట్టు రవి, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్, 6వ వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక, మీడియా ఇంచార్జ్ మునేందర్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, రూరల్ అధ్యక్షులు పులిబిడ్డ రాజు,మహిళా మోర్చా నాయకురాలు బూర పద్మ, నాయకులు పొన్నాల కొమరన్న, శ్రీనివాస్, తాటికంటి రవికుమార్, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మ్యాపింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ వినోద్ కుమార్**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం):** జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటరు మాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) టి. వినోద్ కుమార్ అధికారులకు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి ఓటరు మాపింగ్ ప్రక్రియను పరిశీలించారు. గ్రామ పాలన అధికారులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి యుద్ధ ప్రాతిపదికన మాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సాధా బైనామా, భూ భారతి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిశీలించి నివేదికలు సమర్పించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో విచారణలో ఉన్న అన్ని రకాల సేవలకు సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఓటరు మాపింగ్ పనుల పురోగతిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ పాలన అధికారులతో సమీక్షించారు. జిల్లాలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటరు మాపింగ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి ఉన్నారు.

## కల్తీ వస్తువులపై అవగాహన కలిగి ఉండాలి

**రాష్ట్ర ప్రమాణాల బ్యూరో సురేష్**




**మిర్యాలగూడ ఏప్రిల్ 25(నినాదం):** కల్తీ వస్తువుల విషయంలో ప్రజలకు జరిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలని భారతీయ ప్రమాణాల బ్యూరో హైదరాబాద్ శాఖ అధికారి సురేష్ వివరించారు. శనివారం దామరచర్ల మండలం దిలావర్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కల్తీపై ప్రజలకు సర్పంచ్, నల్లగొండ ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బెజ్జం సాయి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కల్తీ ఎందులో జరిగిన వెంటనే ప్రభుత్వ నిఘా సంస్థలకు, విజిలెన్సీ సభ్యులకు తెలిపి అరికట్టాలన్నారు. గ్రామ ప్రజలకు కల్తీ విషయంలో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించానని దిలావర్ పూర్ సర్పంచ్ సాయి అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, ప్రజలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**కలెక్టర్ చంద్రశేఖర్**




**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 25 (నినాదం):** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న మల్టిపుల్ ఈవెంట్స్ లో పాల్గొని విద్యార్థులు రాణించాలని రాష్ట్ర మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యా సంస్థల సెక్రటరీ బి. సైదులు అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో కనగల్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల విద్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల బీసీ గురుకుల పాఠశాలలు, హాస్టల్ల విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా విద్యతో పాటు, వివిధ రకాల వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు తోడ్పడుతుందని అన్నారు . ఈనెల 24 నుండి మే 8 వరకు నిర్వహిస్తున్న ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా క్రాఫ్ట్, గేమ్స్, స్పోర్ట్స్, కంప్యూటర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. బీసీ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ స్వప్న, డిసిఓ సంధ్యారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## జన జనగణనకు ముమ్మర ఏర్పాట్లు

**• జిల్లా అదనపు కలెక్టర్ రవి**



**హనుమకొండ, ఏప్రిల్ 25 (నినాదం):** జన గణనకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నామని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించామన్నారు.వచ్చే నెల 11 నుంచి గృహ గణనతో జనగణన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇతర ప్రదేశాల్లో ఉన్నవారు కూడా తమ సొంత గ్రామాల్లోని ఇండ్ల వివరాలను నమోదు చేసుకునే విసులుబాటును కల్పించడం జరిగిందన్నారు. గ్రామాల్లో అందుబాటులో లేనివారు వారి ఇంటి వివరాలను ముందుగానే నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించామని అందుకు https:se.cens.gov.in పోర్టల్ లోకి లాగిన్ అయి మన రాష్ట్రాన్ని ఎంపిక చేయాలని సూచించారు. ఇంటి యజమాని పేరు, చరవాణి నెంబరు,మెయిల్ ఐడి వివరాలు నమోదు చేసి వచ్చిన ఓటీపీని పొందుపరచుకోవాలన్నారు.జిల్లా పిన్ కోడ్,గ్రామం,పట్టణం, లొకేషన్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. లొకేషన్లోని వారి ఇంటిని గుర్తించి రెడ్ మార్కుతో మార్కింగ్ చేయాలనీ సూచించారు. ప్రభుత్వం అడిగే 33 ప్రశ్నలకు యజమానులు సమాధామాలను ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్వీయ గణనలో నమోదు చేసుకున్న వివరాలు స్థానికంగా విధులు కేటాయించిన గనకుని వద్దకు "హెచ్"అనే కోడుతో వెళ్తాయని తెలిపారు. గృహ గణనకు వచ్చిన గనకుడు యజమానులు నమోదు చేసిన వివరాలను పరిశీలిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రథమ పౌరులు ముఖ్యులతో 26వ తేదీన స్వీయ గణన చేయించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. గనకులు అడిగిన ప్రశ్నలు అన్నిటికీ నోటిమాట ద్వారానే సమాధానాలు ఇవ్వాలని ఎలాంటి పత్రాలు చూపించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో సీపీఓ సత్యనారాయణరెడ్డి, గణాంక అధికారి రామ్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిఐఈఓకు ఘనంగా సన్మానం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం):** వనపర్తి జిల్లాకు ఇంచార్జ్ డిఐఈఓగా నరేందర్ కుమార్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ వనపర్తి జిల్లా సభ్యులు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఉత్తమ విద్యా సంస్థ అవార్డు గ్రహీత రాంకుమార్, ప్రకాష్, భాస్కర్, రాము, రవీంద్ర గౌడ్, రాజేష్, విజయ్, భానుప్రకాష్, రమేష్ రెడ్డి లు డిఐఈఓ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డిఐఈఓ నరేందర్ కుమార్ ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డిఐఈఓ నరేందర్ కుమార్ మాట్లాడుతూ అన్ని విధాలుగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను సమన్వయంతో నడిపించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ఎక్కడ సమస్యలు రాకుండా చూసుకోవాలని ఆయన యాజమాన్యాలను కోరారు.

## పెబ్బేరులో ఇంధన కొరత

**• బంకుల వద్ద వాహనదారుల బారులు**



**పెబ్బేరు, ఏప్రిల్ 25 (నినాదం):** పట్టణంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్ సరఫరా అంతరాయం ఏర్పడడంతో బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడం సమస్యగా మారింది. ఇంధనం కోసం వాహనదారులు బంకుల వద్ద గంటల తరబడి బారులు తీరుతున్నారు. కొన్ని బంకుల్లో పరిమితంగా సరఫరా జరుగుతుండగా, మరికొన్ని బంకులు పూర్తిగా ఖాళీగా ఉండటంతో పరిస్థితి మరింత విషమించింది. ఈ పరిస్థితి కారణంగా ఉద్యోగులు, వ్యాపారులు, తమ దినచర్యల్లో అంతరాయం ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన వారు కూడా ఇంధనం లభించక ఇబ్బంది పడుతున్నారు. సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించాలని వాహనదారులు అధికారులను కోరుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే ఇంధనం అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


## నిబద్ధతతో సమాచారం సేకరించండి

**• తహసీల్దార్ సత్యనారాయణ స్వామి**




**మహాదేవపూర్ ఏప్రిల్ 25,(నినాదం):** ప్రతి ఎన్యుమరేటర్ నిబద్ధతతో కచ్చితత్వంతో సమాచారం సేకరించి నమోదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ తహసిల్దార్ సత్యనారాయణ స్వామి అన్నారు. 2027 జనాభా గణన కార్యక్రమం నిర్వహణపై గత మూడు రోజులుగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్, సూపర్వై జర్‌లకు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరి సమాచారాన్ని నిబద్ధతతో సేకరించి కచ్చితత్వంతో నమోదు చేయాలని ఆయన వారికి సూచించారు. అనంతరం ఎన్యూమరేటర్, సూపర్వైజర్ లతో సేవా బావ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్స్ ప్రభాకర్ రెడ్డి, రఘునాథ రెడ్డితో పాటు పలువురు ఎన్యూమరేటర్‌లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మలేరియా నిర్మూళన దినోత్సవం



**కాటారం, ఏప్రిల్ 25(నినాదం):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. పీహెచ్సీ నుంచి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పీహెచ్సీ వైద్యురాలు మలేరియా నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వస్తే పీహెచ్సీలో వైద్య పరీక్షలు ఉచితంగా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సుమన్, వందన, గీత, సిబ్బంది సమ్మయ్య, శ్యామల, పుష్పలత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమంత ఆలయ ప్రారంభోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**కోదాడ, ఏప్రిల్ 25(నినాదం):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మే 12న అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో స్వయంభూ హనుమంత ఆలయ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు పురోహితుడు నందుల సత్యనారాయణ శర్మ తెలిపారు. ఇంతకు ముందు మే 9 నుంచి 11 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగనున్నాయని పేర్కొన్నారు. శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేశ్ గౌడ్, ఎన్ఆర్ఐ రవి తదితరులు పాల్గొన్నారు.

DANLAW TECHNOLOGIES INDIA LIMITED
**డాన్లా టెక్నాలజీస్ ఇండియాలిమిటెడ్**
CIN: L72200TG1992PLC015099
యూనిట్ నెం. 201, 202 & 203, గౌరా ఫౌంటెన్ హెడ్, హుడాటెక్నో ఎన్క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్ - 500081
వెబ్సైట్: www.danlawtechnologies.com

**పోస్టల్ బ్యాలెట్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియనోటీసు**

కంపెనీల చట్టం, 2013 ('చట్టం') లోని సెక్షన్ 108తో కలిపి చదివిన సెక్షన్ 110 మరియువర్తించే ఇతర నిబంధనలు (అప్పటి అమలులో ఉన్న ఏవైనా చట్టబద్ధమైన సవరణలు లేదా పునశ్చరణలతో సహా), కంపెనీల (నిర్వహణ మరియుపరిపాలన) నియమాలు, 2014 లోని రూల్ 20 మరియు22 ('నియమాలు'), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ('సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్') లోని రెగ్యు లేషన్ 44, ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా జారీ చేసిన జనరల్ మీటింగ్స్ పై సెక్రటేరియల్ స్టాండర్డ్ ('SS-2'), ప్రతి ఒక్కటి సవరించినట్లుగా మరియు కార్పొ రేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ('MCA') నిర్దేశించినమార్గదర్శకాలకు అనుగుణంగా దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. ఏప్రిల్ 8, 2020 నాటి జనరల్ సర్క్యులర్ నెం. 14/2020, ఏప్రిల్ 13, 2020 నాటి 17/2020 మరియు వివిధ తదుపరి సర్క్యులర్లు, డిసెంబర్ 28, 2022 నాటి సర్క్యులర్ నెం. 11/2022, సెప్టెంబర్ 25, 2023 మరియు ఈ విషయంలో జారీ చేయబడిన ఇతర సంబంధిత సర్క్యులర్లతో కలిపి చదివిన కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ('MCA') నిర్దేశించిన అవసరాల ద్వారా ఇ-ఓటింగ్ ద్వారా జనరల్ మీటింగ్స్ నిర్వహించడం/పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించడం కోసం, సెప్టెంబర్ 22, 2025 నాటి జనరల్ సర్క్యులర్ నెం. 03/2025 (సామూహికంగా 'MCA సర్క్యులర్లు' అని పిలుస్తారు), 24 ఏప్రిల్, 2026 నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొ న్న ప్రత్యేక వ్యాపార అంశం రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా డాన్లా టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ సభ్యుల ఆమోదం కోసం ప్రతిపాదించబడింది.

**సభ్యులకు దీని ద్వారా తెలియజేయడం ఏమనగా:**

**1.** శుక్రవారం, 17 ఏప్రిల్, 2026 నాటి కట్-ఆఫ్ తేదీ నాటికి కంపెనీ/ డిపాజిటరీలతో ఈమెయిల్ చిరునామాలు నమోదైన సభ్యులకు మాత్రమే కంపెనీ 25 ఏప్రిల్, 2026న ఈమెయిల్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీసు పంపడాన్ని పూర్తి చేసింది. ఇంకా, పైన పేర్కొన్న సర్క్యులర్ల ప్రకారం, పోస్టల్ బ్యాలెట్ ఫారం మరియు ప్రీ-పెయిడ్ బిజినెస్ రిప్లై ఎన్వలప్ లతో కూడిన పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక కాపీని సభ్యులకు పంపలేదు. అందువల్ల, సభ్యులు తమ అంగీకారాన్ని లేదా అసమ్మతిని రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే తెలియజేయవలసి ఉంటుంది. రిమోట్ ఈ-ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించడం కోసం కంపెనీ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) సేవలను వినియోగించుకున్నది.

**2.** వివరణాత్మక ప్రకటనతో కూడిన పైన పేర్కొన్న నోటీసు కంపెనీ వెబ్సైట్ **"www.danlawtechnologies.com"**, స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్సైట్ అనగా BSE లిమిటెడ్ వెబ్సైట్ **"www.bseindia.com"** మరియుఇ-ఓటింగ్ ఏజెన్సీ NSDL వెబ్సైట్ **"www.evoting.nsdl.com"** లలో అందుబాటులో ఉంది. ఈ-మెయిల్ చిరునామా నమోదు కాని సభ్యులు, తమ ఓట్లను ఎలక్ట్రానిక్ పద్ధతిలో వేయడానికి పైన పేర్కొన్న వెబ్సైట్లలో అందుబాటులో ఉన్న పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క నోట్స్ లో పేర్కొన్న విధానాన్ని చూడవలసినదిగా కోరడమైనది.

**3.** రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం ద్వారా సభ్యులు తమ ఓటు వేయడానికి అర్హతను నిర్ణయించే కట్-ఆఫ్ తేదీ శుక్రవారం, 17 ఏప్రిల్ 2026. కట్-ఆఫ్ తేదీ నాటికి కంపెనీ సభ్యుల రిజిస్టర్ లో లేదా డిపాజిటరీలచే నిర్వహించబడే లబ్ధిదారుల రిజిస్టర్ల లో ఎవరి పేర్లు కనిపిస్తాయో వారు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందడానికి అర్హులు.

**4.** రిమోట్ ఈ-ఓటింగ్ వ్యవధి ఆదివారం, 26 ఏప్రిల్, 2026 ఉదయం 9:00 గంటలకు (IST) ప్రారంభమై, సోమవారం 25 మే, 2026 సాయంత్రం 5:00 గంటలకు (IST) ముగుస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ ఆ తర్వాత NSDL ద్వారా నిలిపివేయబడుతుంది. ఒక తీర్మానంపై సభ్యుడు ఒకసారి ఓటు వేసిన తర్వాత, వారు దానిని తదుపరి మార్చుకోవడానికి లేదా మళ్లీ ఓటు వేయడానికి అనుమతించబడరు. రిమోట్ ఇ-ఓటింగ్ కోసం వివరణాత్మక విధానం/సూచనలు పోస్టల్ బ్యాలెట్ నోటీసు నోట్స్ లో పేర్కొనబడ్డాయి.

**5.** పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించడానికి హైదరాబాద్ కు చెందిన ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్ మిస్టర్ బివి శరవణను స్క్రూటినైజర్‌గా కంపెనీ నియమించింది.

**6.** ఏదైనా సందేహాల విషయంలో, మీరు **www.evoting.nsdl.com** మరియు యొక్క డౌన్లోడ్ విభాగంలో అందుబాటులో ఉన్న వాటాదారుల కోసం తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs) మరియు వాటాదారుల కోసం ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ ను చూడవచ్చు లేదా టోల్ ఫ్రీ నంబర్: +91-22-48867000 మరియు +91-22-24997000 కు కాల్ చేయవచ్చు లేదా **evoting@nsdl.com** కు అభ్యర్థనను పంపవచ్చు.

**7.** పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు 27 మే, 2026న లేదా అంతకుముందు కంపెనీ వెబ్సైట్ **www.danlawtechnologies.com** మరియుఇ-ఓటింగ్ ఏజెన్సీ NSDL వెబ్సైట్ **www.evoting.nsdl.com** లో ఉంచడం ద్వారా ప్రకటించబడతాయి. ఫలితాలు ఒకేసారి స్టాక్ ఎక్సేంజీ కి కూడా తెలియజేయబడతాయి.

డాన్లా టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ కోసం
గౌరవ్ పద్మావర్
కంపెనీ సెక్రటరీ మరియు కంప్లయన్స్ ఆఫీసర్
మెంబర్ షిప్ నంబర్: A44421

స్థలం: హైదరాబాద్
తేదీ: 25-04-2026

తెలంగాణ ప్రభుత్వము
**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
**ఆపరేషన్ : తాండూరు డివిజన్**

**టెండరు ప్రకటన నం. 02/26-27**

తాండూరు డివిజన్‌లోని తాండూరు సబ్ డివిజన్ యొక్క కొడంగల్ సెక్షన్‌లో సంగాయిపల్లి (గ్రా.), లక్ష్మిపల్లి (గ్రా.), కస్తూర్‌పల్లి (గ్రా.) & బుజుఖాన్‌పల్లి (గ్రా.) వద్ద 11 కెవి మరియు ఎల్‌టి లైన్లతో 6 నెం.ల 100 కెవిఎ డిటిఆర్‌ల స్థాపన కోసం కొత్తగా అర్హత గల బిడ్డర్ల నుండి టెండర్ బిడ్లు కోరబడుచున్నవి. www.tgsouthernpower.com ఫోన్ నెం. **8712469718** లేదా **8712469738** ఇ-మెయిల్ : deoptandur@gmail.com

సం/- DE/OP/తాండూరు/TGSPDCL.,

DIPR RO NO. 1451-PP/CL/ADVT/2026-27, Dt: 25.04.2026

## జనగణనకు ఏర్పాటు పూర్తి..

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం):** జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా మొదటి దశ అయిన గృహ లెక్కింపు మరియు గృహ వసతి గణన 11.05.2026 నుండి 09.06.2026 వరకు నిర్వహించబడనుందని తెలిపారు. ఈ ప్రక్రియకు ముందుగా ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు స్వీయ లెక్కింపు సదుపాయాన్ని వెబ్ పోర్టల్ ద్వారా 26.04.2026 నుండి 10.05.2026 వరకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ గృహ మరియు కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇంటి సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడానికి ఇది సులభమైన మరియు వేగవంతమైన విధానమని అన్నారు. మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా నమోదు చేసుకోవచ్చని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత ఒక యూనిక్ కోడ్ వస్తుందని, దీనిని తదుపరి గణనాధికారికి చూపించాలన్నారు. స్వీయ లెక్కింపులో పాల్గొనడం ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, బ్యాంకు ఉద్యోగులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు మరియు ఇతర వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరూ 26.04.2026 నుండి 10.05.2026 వరకు స్వీయ లెక్కింపులో తప్పనిసరిగా పాల్గొని జనగణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

## ఎస్ఐ ఆర్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 25 (నినాదం):** స్పెషల్ ఇంటెన్సివ్ సమ్మరీ రెవిజన్ (ఎస్ఐఆర్)లో మ్యాపింగ్ పనులు నత్తనడకన నిర్వాహంచడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్, జిల్లా ఎన్నికల, ఓటర్ నమోదు అధికారి ఎం. నారాయణ్ అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మిర్యాలగూడ పట్టణ ఏనుమరేటర్ల (బూత్ లెవెల్ ఆఫీసర్ల) సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 50 శాతం జరగగా మిర్యాలగూడ పట్టణంలో అతి తక్కువ జరిగింది కొన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో 1, 2, 3 శాతం మాత్రమే జరిగిందని ముగ్గురు బూత్ ఆఫీసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా పని చేస్తే కఠిన చర్యలు తప్పకుండ తీసుకుంటామని కోపంగా అన్నారు. పట్టణంలో అతితక్కువ జరగడంతో ఉన్నతాధికారులు ఎందుకిలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నో సార్లు అవగాహనా కల్పించిన పని తీరు మారడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 10 రోజుల్లో కనీసం 70 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని కోరారు. మే నెల సెలవుల్లో కూడ పని చేయాలని ఆయన కోరారు. పూర్తి అవగాహనతో అప్పగించిన పనులు చేయాలని ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. మ్యాపింగ్ సత్వరం జరిగేలా చురుకుగా పని చేయాలని ఆమె కోరారు. సమావేశంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్, మెప్మా టీఎంసి పి. బక్కయ్యలు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హైమావతి

**ఆన్ లైన్ లో ఇంటి వివరాలు నమోదు**
**ఎలక్ట్రోల్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి**
**సెన్సెస్ 2027 విజయవంతం చేయాలి**
**డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**గణన ప్రక్రియ ప్రదర్శకంగా నిర్వహించాలి**




**సిద్ధిపేట బ్యూరో, నినాదం**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం రోజున సెన్సెస్ – 2027 ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన(సెల్ఫ్ ఎమ్యునరేషన్) ప్రక్రియ గూర్చి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లకు జిల్లా కలెక్టర్ హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సెన్సస్ 2027లో భాగంగా,జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సెల్ఫ్ ఎమ్యునరేషన్ ప్రక్రియ ప్రచారం చెయ్యడానికి ఏప్రిల్ –26 రోజున జిల్లాలోని స్థానిక ఎమ్మెల్యే, ఏంపి, జడ్జి, ఏంఎల్ సి లకు ముందస్తు సమాచారం అందించి వారి స్వగృహంలో నిర్దేశిత వెబ్ సైట్ లో సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ ఎమ్యునరేటర్లు చేయించాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే రెండు బ్యాచ్ వారిగా ఎమ్యునరేటర్లకు శిక్షణ అందించామని తెలిపారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా గ్రామాల్లో సర్పంచ్, గ్రామాల్లో పలువురు ప్రముఖులు, మహిళ సమాఖ్య అధ్యక్షులు, సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ చేసుకునేల చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఏంపిడిఓ లను ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు లచే సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేయించాలని కమిషనర్ లకు ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి స్వంత గృహాల వద్ద సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేసుకోవాలని తెలిపారు.ఈ డిజిటల్ విధానం ద్వారా పౌరులు ఎటువంటి ఆటంకం లేకుండా, ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవచ్చని, తద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మరియు వేగంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సెల్ఫ్ ఎమ్యునరేషన్ ఈ డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెన్సస్ 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో వేగం పెంచాలని ఆదేశించారు. రోజు వారిగా ఇచ్చిన టార్గెట్ ఆధారంగా ఈ నెల 30 వరకు ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ తప్పనిసరిగా పూర్తి పూర్తి చెయ్యాలని తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జెడ్పీసిఈఓ రమేష్, డిపిఓ రవీందర్, సెక్టోరల్ అధికారి రామస్వామి, సూపరిండేంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను
# సన్మానించిన బిసిటియు నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం):**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ డా. నాగ మోహన్ ని బిసిటియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆసుపత్రిలోని ఆయన ఛాంబర్ లో కలిసి శాలువా, పూల బొకే తో పాటు సావిత్రి బాయి పూలే జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ సేవా గుణం, పేదల పక్షపాతి అయిన నాగమోహన్ జిల్లా ఆసుపత్రి కి సూపరింటెండెంట్ గా రావడం తో పేదలకు ఆరోగ్య పరంగా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్, టీఎన్జీవో జిల్లా అసోసియేటడ్ అధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, బిసిటియు అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామ కృష్ణ, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కోశాధికారి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, వేణు, రవిచంద్ర, సుమన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

## పనుల్లో నాణ్యత తో పాటు వేగం అవసరం: ప్రజారోగ్య శాఖాధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం)**



నగరంలో కొనసాగుతున్న యూజీడి,వాటర్ వర్క్స్, ఇంటింటికి నల్లా కనెక్షన్లు తదితర పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజారోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులో వేగం పెంచాలని సూచించారు. అలాగే ఇంటి నుంచి డ్రైనేజీకి అనుసంధానం చేసే పైప్ లైన్ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పనిచేసే బృందాల సంఖ్యను పెంచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో మొత్తం 91 కిలో మీటర్ల యూజిడి పనులు మంజూరైతే ఇప్పటివరకు సుమారు 30 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మరింత వేగంగా పనులు కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే అమృత్ 2 పథకం కింద 19 వాటర్ ట్యాంక్ లు మంజూరయ్యాయన్నారు. ఇందులో పలు ట్యాంక్ లు ఆయా దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇక అర్సపల్లి సమీపంలోని రామర్తి చెరువు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నా యని తెలిపారు. ప్రతి పనిపై అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల్లో పురోగతి వేగంగా సాధించాలని తెలిపారు. పలుచోట్ల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, వాటిపై ప్రత్యేకంగా దృష్టి సాధించాలని పేర్కొన్నారు. తొందర్లోనే తాను పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానని అధికారులతో చెప్పారు. సమావేశంలో ప్రజారోగ్య శాఖ డీఈ నగేష్, ఏఈ లు వీణ, శివకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

# రేషన్ షాప్ సీజ్.. డీలర్ పై చర్యలు

**కల్వకుర్తి ఏప్రిల్ 25 (నినాదం)**

తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామంలో అక్రమ రేషన్ రవాణాకు అడ్డుకట్ట వేసిన గ్రామస్తులు రేషన్ డీలర్ షిప్‌ను రద్దు చేసి, స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరుతున్న గ్రామస్థులు ఆర్ ఐ శ్రవణ్ కుమార్, జీపీవో నర్సింహా 21.50 క్వింటల రేషన్ బియ్యం పట్టుకొని డీలర్ వసంత పై 6ఏ కేసు నమోదు చేసి రేషన్ షాప్ ని సీజ్ చేయడం జరిగింది చాలా కాలంగా జరుగుతున్న ఈ అక్రమ రవాణాకు చెక్ పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు సదరు రేషన్ డీలర్ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని, ఆ స్థానంలో గ్రామంలోని నిరుద్యోగ యువతకు రేషన్ డీలర్‌షిప్ ఇచ్చి ఉపాధి కల్పించాలని , గ్రామస్తులు అధికారులను కోరారు..





## నగరంలో తిష్టవేసిన సమస్యలు పరిష్కరించాలని
# మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం)**

నగరంలో ఎన్నో ఏళ్ళుగా తిష్టవేసి ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నగర కార్యదర్శి బెజుగాం సుజాత ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నగరంలో పలు డివిజన్ లలో సిసి రోడ్లు ,మురికి కాలువలు, డ్రైనేజీ లీకేజీలు, దోమల బెడద, కుక్కల బెడద విపరీతంగా ఉండడంతో వీటివల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్య ప్రతి వార్డులో ఉందని, అలాగే ప్రధానంగా హమాల్ వాడి, నాందేవ్ వాడ, అంబేద్కర్ కాలనీ ,దుబ్బ, మిర్చి కంపౌండ్, రోటరీ నగర్, గాజులపేట్, ఆటోనగర్, నాగారం 80 క్వార్టర్స్, ఆర్ జి కే అపార్ట్ మెంట్స్, టైలర్స్ కాలనీ, 300 క్వాటర్స్, దొడ్డి కొమురయ్య నగర్, అసద్ బాబా నగర్, భారత్ రాణికాలనీ, బహుజన కాలనీలో ఎక్కువ సంఖ్యలో నిరుపేద ప్రజలు నివసిస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ ఈ వార్డులలో ప్రత్యేక దృష్టి పెట్టి, ఈ వార్డులను ఒకసారి సందర్శించి వారి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రజలకు కనీస సౌకర్యాల కల్పించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం నగర నాయకులు అడివాల అనిత, నల్వాల నరసయ్య, అంజయ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.




## దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషే రహదారి పనులకు
# బాట వేసిందని కాంగ్రెస్ వాదన

**మల్హర్ ఏప్రిల్ 25 (నినాదం):**

భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లే అడవి మార్గం రహదారి అనుమతుల అంశంపై రాజకీయ వివాదం నెలకొంది.2018 నుంచి 2023 వరకు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అటవీ శాఖ మంత్రి మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి నిర్మాణానికి అవసరమైన అనుమతులు తీసుకువచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫేస్–2 అనుమతులను కూడా సాధించి రోడ్డు పనులు ప్రారంభించామని పేర్కొన్నారు.అయితే, 2023లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పుట్ట మధు కాంగ్రెస్ ప్రభుత్వం ఫేస్–2 అనుమతులను తీసుకురాలేదని వ్యాఖ్యానించిన సంగతి గుర్తుచేసిన కాంగ్రెస్ నాయకులు, అలాంటి పరిస్థితిలో బీఆర్ఎస్ మల్హర్ మండల నాయకులు పుట్ట మధుకు పాలాభిషేకం చేయడం సరైనది కాదని విమర్శించారు. "మీ నాయకుడే 2023 వరకు ఫేస్–2 అనుమతులు రాలేదని చెప్పినప్పుడు ఇప్పుడు పాలాభిషేకం చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము" అని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్హర్ రావు, పెద్దతుండ్ల గ్రామ సర్పంచ్ బండారి నరసింగం, ఉపసర్పంచ్ తాళ్ల రవీందర్, వార్డు సభ్యులు తాటికొండ కేశవచారి, బియ్యని రాజమొగిలి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజ సమ్మయ్య, యువజన వైస్ ప్రెసిడెంట్ అడ్డూరి శివ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండి, మాజీ సర్పంచ్ రాజునాయక్, నాయకులు బియ్యని కుమార్, కిషన్ నాయక్, బొంతల రవి, గోవర్ధన్, జంగ పోచయ్య, పొలం మల్లయ్య, వెంకట స్వామి, గంట వెంకటేష్, అడ్వాల శ్రీను, ప్రభాకర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం

## క్రమశిక్షణే ఆభరణం - విజయమే గమ్యం.. స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో





**ఖమ్మం, ప్రతినిధి ఏప్రిల్ 25 (నినాదం)**

గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం అని, ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యా సంవత్సరాన్ని అత్యంత క్రమశిక్షణతో, ఉత్తమ ఫలితాలతో పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో శనివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న జోనల్ ఆఫీసర్ అలివేలు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు, అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయ బృందానికి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో వారు చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.

**సెలవుల్లోనూ 'లక్ష్యం' వీడొద్దు :**

వేసవి సెలవుల కోసం ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్వేరో నెట్వర్క్ ఆకాంక్షిస్తుందన్నారు. సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేసేలా సముచిత మార్గదర్శకత్వం అందించాలని కోరారు. కొత్త లక్ష్యాలతో, రెట్టింపు ఉత్సాహంతో తదుపరి విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వేరో జిల్లా కమిటీ తరుపున విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.





# భగీరథ మహర్షి ఆశయాలు స్ఫూర్తిదాయకం

## సమాజాభివృద్ధికి ఆయన చూపిన మార్గం ఆదర్శం

**జిల్లా బీసీ అభివృద్ధి శాఖా అధికారి జ్యోతి.. కలెక్టరేట్‌లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 23: (నినాదం )**

శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భగీరథ మహర్షి చూపిన మార్గం నేటి తరానికి దారిదీపంలా నిలుస్తుందని అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో భగీరథ మహర్షి జీవితం, సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్, ఎన్. బాలకృష్ణ, బి. విజయ్ కుమార్, అనిశెట్టి లక్ష్మీనారాయణ, టి. రంగనాధ స్వామిలు హాజరై మహర్షి గొప్పతనాన్ని కొనియాడారు. భగీరథ మహర్షి ఆశయాలు సమాజంలో సమానత్వం, సేవాభావం పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి. జ్యోతి మాట్లాడుతూ.... భగీరథ మహర్షి సమాజ అభ్యున్నతి కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చెప్పారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని సూచించారు. ముఖ్యంగా యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని పిలుపు నిచ్చా రు. కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రజనీకాంత్‌ను సన్మానించిన
# ఉద్యోగ సంఘాల నాయకులు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం):**



తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడిగా నియామకమైన ప్రముఖ విద్యావేత్త రజనీకాంత్ ని శాలువ, పూల బొకే తో ఘనంగా సన్మానించి, సావిత్రిబాయి పూలే జ్ఞాపిక ను అందించారు . ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్, టీఎన్జీవో జిల్లా అసోసియేటడ్ అధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజులు మాట్లాడుతూ రజనీకాంత్ సభ్యుడిగా తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధి లో ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్, సుమన్, రంజిత్, ప్రుథ్వి తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ పాత బస్టాండ్‌లో చలివేంద్రం

## ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు
## చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

**ఆర్మూర్, ఏప్రిల్ 25( నినాదం):**

భీంగల్ పట్టణం లో గల పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు భీంగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శనివారం రోజున ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గోపి గంగాధర్ తెలిపారు. చలివేంద్రాన్ని భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ బొదిరే నాగమణి స్వామి, మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, చలివేంద్రాల్లో ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు తాగునీరు సేవించేందుకు భీంగల్ పట్టణం కిరాణా వర్తక సంఘం యూనియన్ సభ్యులు చలివేంద్రానికి ప్రతిరోజు ఉచితంగా నీటిని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని చైర్పర్సన్ బొదిరే నాగమణి స్వామి, కమిషనర్ గోపి గంగాధర్, కౌన్సిలర్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోట సతీష్, అంజుమ్ అలీ, మేనేజర్ నరేందర్, వార్డు అధికారులు, పట్టణ కిరాణా వర్తక యూనియన్ సభ్యులు, రవి, సూరజ్, అనిల్, అభిలాష్, రాజు, నాయకులు దినేష్,నవీన్, తదితరులు, పాల్గొన్నారు.




# నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఐక్యత సహకారంతో ఎస్సై కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు.. శిక్షణ కేంద్రం ప్రారంభించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎస్ఐ రాఘవేందర్

**కల్వకుర్తి ఏప్రిల్ 25 (నినాదం)**





మాడుగుల మండల కేంద్రంలో ప్రారంభమైన ఐక్యత ఉచిత ఎస్ఐ కానిస్టేబుల్ శిక్షణ కేంద్రం ముఖ్య అతిథులుగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరియు మాడుగుల ఎస్సై రాఘవేందర్ హాజరై శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ యువతకు అవకాశాలు లేక కాదు అవకాశాలను అందిపుచ్చుకునే వేదికలు లేక వెనుకబడుతున్నారని,ఆ లోటును పూడ్చడానికే అందరికి అందుబాటులో ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని,ప్రతి నిరుపేద విద్యార్థి ఈ శిక్షణ వనరులను వినియోగించుకొని ఉద్యోగాన్ని సాధించే స్థాయికి మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోండి, కష్టపడితే పోలీస్ ఉద్యోగం మీ అందరిదీ అవుతుంది,పేదరికం,గ్రామీణ నేపథ్యం మన లక్ష్యానికి అడ్డంకి కాకూడదు,ఈ గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న శిక్షణ కేంద్రాల నుండి పెద్ద ఎత్తున భవిష్యత్ ఎస్సైలు, కానిస్టేబుళ్లు తయారవ్వాలి,అదే మా లక్ష్యం అనీ,అందుకు అవసరమైన వనరులను సమకూర్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు..అనంతరం ఎస్సై రాఘవేందర్ మాట్లాడుతూ గ్రామీణ నిరుద్యోగ యువత కోసం సుంకిరెడ్డి చేపడుతున్న సేవలు అభినందనీయమని,యువత భవిష్యత్తు కోసం ఉచితంగా శిక్షణ అందించడం గొప్ప సామాజిక బాధ్యత అని అన్నారు,క్రమశిక్షణ, అంకితభావం, కఠోర సాధనతో విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు, పోలీస్ నియామకాలలో విజయం సాధించాలంటే కేవలం చదువు సరిపోదని, మానసిక దృఢత్వం, శారీరక ఫిట్‌నెస్, క్రమశిక్షణ కూడా సమానంగా అవసరమని విద్యార్థులకు సూచించారు. సరైన వనరులు లేక ఆర్థిక పరిస్థితులు సహకరించక వెనకబడిపోతున్న గ్రామీణ యువతకు గొప్ప చేయుతనిస్తూ ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కృషికి గుర్తింపుగా ఈ శిక్షణ కేంద్రం నుంచి పెద్ద ఎత్తున యువత భవిష్యత్ పోలీస్ అధికారులుగా రావాలని తెలుపుతూ,విద్యార్థుల అందరి తరుపున సుంకిరెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాని పేర్కొన్నారు, శిక్షణ కేంద్రంలో చేరిన విద్యార్థులు మాట్లాడుతూఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు కావడం తమకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు, సుంకిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రజితదేవయ్య ,శ్రీను నాయక్,ఉప సర్పంచ్ లు సూదిని శరత్ రెడ్డి,రాజేందర్ నాయక్, ఫౌండేషన్ మండల ఇంచార్జి సూదిని జైపాల్ ,సీనియర్ నాయకులు సూదిని చంద్ర రెడ్డి,చిక్కుడు జంగయ్య,ఫౌండేషన్ సభ్యులు నాగిళ్ళ శివ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతులను అభివృద్ధి పరుస్తాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం):** సిఎంసి నిజాం పేట్ సర్కిల్ నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో లబ్ధిదారులకు అందుతున్న సదుపాయాలపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో మంజీరా నీటి సరఫరా సామర్థ్యం, సీసీ కెమెరాల ఏర్పాటు, పోకిరిల బెడద, పార్క్ అభివృద్ధి, పారిశుద్ధ్యం, దోమల బెడద, వీధిదీపాల ఏర్పాటుపై లబ్ధిదారులు ఎమ్మెల్యే కు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇప్పటికే పలుమార్లు మా దృష్టికి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటూ అన్ని వసతులు కల్పించామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మత్తు పానీయాల సేవనం, పోకిరిల బెడద ఎక్కువగా ఉందని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పోకిరిల బెడదను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు అధికారులు, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాలతో పాటు పలు విభాగాల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఆగం రాజు, చందు, గాజుల సుజాత, రంగరాయ ప్రసాద్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లా సముదాయాల కమిటీ సభ్యులు తలారి రాము, మహేష్, నందు, జ్యోతిక, గోపాల్, కృష్ణవేణి, స్వరూప, రామ్ రెడ్డి, వెంకటస్వామి, నందీశ్వర్, స్వామి, రాజేష్, లబ్ధిదారులు, స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలు పరిశీలించిన ఎమ్మెల్యే. నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ఎమ్మెల్యే స్థానిక పార్టీ నేతలు అధికారులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులకు అందుతున్న సదుపాయాలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువైపులా ప్రహరీ గోడ నిర్మాణం, వాటర్ లీకేజీ, లిఫ్ట్ ల నిర్వాహణ, నీటి సంపు, ప్రార్థన మందిరాలపై స్థలాల కేటాయింపు, పార్కుల అభివృద్ధి, అంగన్ వాడి కేంద్రం ఏర్పాటు, బస్తీ దవాఖాన, స్మశాన వాటిక కోసం స్థలం కేటాయింపు, వీధి దీపాల ఏర్పాటు వంటి సదుపాయాలను కల్పించాలని ఎమ్మెల్యే కు స్థానికులు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తున్నామని, రానున్న రోజుల్లో ఇండ్లలో మౌలిక వసతులతో పాటు ప్రార్థన మందిరాలు, వైకుంఠధామాలకు స్థలాలు కేటాయించి అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు, రెవెన్యూ, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ విభాగాలతో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఆగం రాజు, చందు, గాజుల సుజాత, రంగరాయ ప్రసాద్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయ కమిటీ సభ్యులు ఫర్జానా సలీం, షేక్ అహ్మద్, కె. రాజు, బిపిన్, లాజర్, జయరాజు, నరసింహ, రవి, రమేష్, కృష్ణ, వెంకట్రావు, శివ ప్రసాద్, రఫీక్, పాల్గొనా చారి, షాహిన్ శర్మ, ఝాన్సీ, గంటా రాము, ప్రదీప్, వినయ్, గిరిబాబు, హైమద్, లబ్ధిదారులు, స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణతో

# పాటు హిందూ సమాజ ఐక్యత అవసరం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**





**మల్కాజిగిరి, ఏప్రిల్ 25(నినాదం) :** భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు, హిందూ సమాజ ఐక్యత అత్యంత అవసరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మెట్ లోని మూడు గుళ్ళ ఆలయ ప్రాంగణంలో హిందూ బంధువుల ఐక్యతను ప్రతిభందించే విధంగా హిందూ సమ్మేళనం మహాసభ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పరస్పర ఐక్యతతో ముందుకు సాగితేనే సంప్రదాయాలు, విలువలు మరింత బలపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, మాజీ చైర్మన్ బాల లింగం, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, పేపర్ శీను గంగాధర్ కృష్ణ, బాలకృష్ణ, జనార్ధన్, సురేష్, శివ సాయి యాదవ్, శ్రీనివాస్, సాయి గౌడ్, మణిరత్నం, సర్వేష్ యాదవ్, చందు, హేమంత్ పటేల్, ఎమ్మార్ శీను, బంటి, రాము, వినీత్ తదితరులు, సమ్మేళన కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో ఎం.కిషోర్‌కు పీహెచ్.డీ



**పటాన్చెరు, ఏప్రిల్ 25(నినాదం) :** హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎం. కిషోర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పెరోవ్ స్కైట్ సౌర సెల్స్ కోసం బెంజోళీ1,2-బి:4,5-బిరిడైథయోఫేన్ ఆధారిత నూతన రంధ్ర వాహక పదార్థాలు: సంశ్లేషణ, వర్గీకరణ, అనువర్తనాల'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విష యాన్ని వెల్లడించారు. పునరుత్పాదక శక్తి రంగంలో అభివృద్ధి చెందుతున్న, ఆశాజనకమైన సాంకేతికత అయిన పెరోవ్ స్కైట్ సోలార్ సెల్స్ కోసం అధునాతన రంధ్ర వాహక పదార్థాల (హెచ్టీఎమ్ఎస్) రూపకల్పన, అభివృద్ధిపై ఈ పరిశోధన కేంద్రీకృతమైందని తెలియజేశారు. నవీనమైన బెంజెళీ1,2-బి:4,5-బిరిడైథయోఫేన్ ఆధారిత సేంద్రియ పదార్థాలను సంశ్లేషించడం ద్వారా, సౌర సెల్స్ పనితీరులో సామర్థ్యం, స్థిరత్వానికి సంబంధించిన కీలక సవాళ్లను ఆయన పరిష్కరించారన్నారు. కొత్తగా అభివృద్ధి చేసిన రంధ్ర వాహక పదార్థాలు అద్భుతమైన ఉష్ణ స్థిరత్వాన్ని సమర్థవంతమైన ఆవేశ రవాణాను, అనుకూలమైన శక్తి అమరికను ప్రదర్శిస్తాయని ఈ అధ్యయనం నిరూపించినట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఈ పదార్థాలను వినియోగించుకున్న డోపెంట్-రహిత పెరోవ్ స్కైట్ సౌర సెల్స్, మెరుగైన కార్యాచరణ స్థిరత్వంతో పాటు, 21.14 శాతం వరకు విద్యుత్ మార్పిడి సామర్థ్యాన్ని సాధించాయని తెలిపారు. తక్కువ ఖర్చుతో కూడిన, అధిక పనితీరు గల సౌర సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో, సుస్థిర ఇంధన పరిష్కారాలకు దోహదపడటంలో, వినూత్న అణు రూపకల్పన యొక్క సామర్థ్యాన్ని ఈ పరిశోధన నొక్కి చెప్పిందన్నారు. డాక్టర్ కిషోర్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సమ్మేళనం

**సనాతన ధర్మమే ప్రపంచ శాంతికి మూలాధారం**

**తంగడపల్లి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ గురు శివయోగి శివాచార్య మహాస్వామి**






**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం) :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) శతాబ్ది ఉత్సవాల వేళ దేశవ్యాప్తంగా సాగుతున్న హిందూ సమ్మేళనాల పరంపరలో భాగంగా, శనివారం ఈశ్వరపురం ఉప మండలం కేంద్రంగా హిందూ సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఏప్రిల్ 25 సాయంత్రం జరిగిన ఈ ఆధ్యాత్మిక, సామాజిక చైతన్య సభకు చుట్టుపక్కల 10 గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**పంచ పరివర్తనతోనే సమాజ వికాసం**

ప్రముఖ సామాజికవేత్త, మహిళా వక్త శ్రీమతి కోట్ల చంద్రకళ ఈ సమ్మేళనంలో పాల్గొని 'పంచ పరివర్తన' అంశంపై లోతైన విశ్లేషణ చేశారు. సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు మరియు స్వదేశీ స్వావలంబన అనే ఐదు సూత్రాల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో మృగ్యమవుతున్న కుటుంబ జీవన విలువల ఆవశ్యకతను వివరిస్తూ, సమాజానికి అద్భుతమైన సందేశాన్ని అందించారు.

**వ్యక్తి నిర్మాణమే సంఘ లక్ష్యం**

ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ శ్రీ బోల నాగభూషణం ముఖ్య వక్తగా విచ్చేసి సంఘ సిద్ధాంతాలను వివరించారు. వంద ఏళ్ల క్రితం సంఘం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు సాధించిన విజయాలను ఆయన ప్రస్తావించారు. దేశభక్తి గల పౌరులను తీర్చిదిద్దడం ద్వారా 'వ్యక్తి నిర్మాణం' అనే ప్రక్రియను సంఘం ఏ విధంగా నిరంతరం కొనసాగిస్తుందో ఆయన వివరించారు. సమాజ సేవలో ఆర్ఎస్ఎస్ పాత్రను గుర్తుచేస్తూ, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

**ధర్మ రక్షణే మన కర్తవ్యం..**

కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన తంగడపల్లి ఆశ్రమ పీఠాధిపతులు ష.బ్ర. 108 శ్రీ గురు శివయోగి శివాచార్య మహాస్వామి గారు సనాతన ధర్మ విశిష్టతను ఉద్ఘాటించారు. మన ధర్మంపై మనకు సరైన అవగాహన లేకపోవడం వల్లనే మత మార్పిడులు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పాటించడం ప్రతి హిందువు బాధ్యతని, ప్రపంచ శాంతికి హిందుత్వమే మూలాధారమని స్వామివారు ప్రబోధించారు. ఈ సమ్మేళనానికి సుమారు 500 మంది మహిళలు, 1000 మంది పురుషులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విచ్చేసిన భక్తులందరికీ గ్రామ శ్రీ లక్ష్మీ వర్తక సంఘం వారు అన్నప్రసాద వితరణ చేపట్టారు. తమ ప్రాంతంలో ఇంతటి బృహత్తర కార్యక్రమం జరగడం పట్ల ఈశ్వరపురం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరిన్ని జరగాలని వారు ఆకాంక్షించారు.

# ఆధ్యాత్మిక భోధనలు, ధర్మమార్గం చూపిన గొప్ప గురువు వీర బ్రహ్మేంద్ర స్వామి

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 - సూరారం డివిజన్ న్యూ శివాలయ నగర్ లోని శ్రీ జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ 35వ ఆరాధన బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై వీర బ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక భోధనలు, ధర్మమార్గం చూపిన గొప్ప గురువు వీర బ్రహ్మేంద్ర స్వామి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిహెచ్.నర్సింహా రెడ్డి, డి. రాజలింగం, ఎన్. వెంకటేష్ గౌడ్, డి. కృష్ణ, వసంత్, శ్రీధర్, సునీల్ గౌడ్, ప్రభాకర్, రవి కుమార్, విఠల్ గైక్వాడ్, మెకానిక్ ప్రేమ్, డి. బాబురావు, తేజ, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎండి. సిద్దిక్, సీనియర్ నాయకులు వారాల వినోద్, శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీను, రాజ్ కుమార్, డేవిడ్, కిరణ్, లక్ష్మణ్, శేఖర్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో 58 జీవో పట్టాలు 59 జీవో

**రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోవాలని ఈటెల రాజేందర్ కు వినతి**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 58 జీవో ద్వారా పేద ప్రజానీకానికి ప్రభుత్వ ఉచిత పట్టాలు అందజేయడంతో పాటు 59 జీవో ప్రకారం స్థలాల రిజిస్ట్రేషన్లు పునః ప్రారంభించేలా చర్యలు చేపట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకూరావాలని మేడ్చల్ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు బిజెపి పార్టీ ముఖ్య నేతలు వినతిపత్రం అందజేశారు. బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కలిసి కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 58, 59 ప్రకారం వారి నివాసం స్థలాలకు ఉచిత పట్టాలతో పాటు అవసరమైన రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు కావలసిన అర్హత సంబంధిత వివరాలను అధికారులు సేకరించారని కావలసిన ధ్రువీకరణ పత్రాలను సైతం ప్రభుత్వానికి సమర్పించినట్లు ఈటెల రాజేందర్ కు వివరించారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో 58 జీవో ప్రకారము ఉచిత పట్టాలు పొందడం 59 జీవో ప్రకారంగా రిజిస్ట్రేషన్లు చేయించుకునే ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయిందని ఆ ప్రక్రియను తిరిగి పున ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టేలా చూడాలని ఈ సందర్భంగా బిజెపి ముఖ్య నేతలు ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వివరాలు తెలపడంతో పాటు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, బిజెపి నాయకులు పత్తి రఘుపతి రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ప్రచార సహ కార్యదర్శి, జూటూరి వేణు గోపాలరావు బిజెపి సీనియర్ నాయకులు, సంతోష్ గుప్తా డివిజన్ బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదం.. నీలగిరి తోట దగ్ధం

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**



**దుబ్బాక, ఏప్రిల్ 25 (నినాదం) :** దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో శుక్రవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు సాల్వేరి అంజయ్యకు చెందిన ఆకారం రోడ్డులో ఉన్న నీలగిరి తోటలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, కొద్ది సమయంలోనే తోట మొత్తం అగ్నికి ఆహుతైంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, ఫైర్ ఇంజిన్ సహాయంతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో సమీపంలోని ఇతర పంట పొలాలకు మంటలు వ్యాపించే ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటనలో రైతుకు గణనీయమైన ఆర్థిక నష్టం సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన ఫైర్ అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎండాకాలంలో గడ్డి తగలబెట్టేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గాలి వేగం ఎక్కువగా ఉండే సమయంలో చిన్న నిప్పురవ్వ కూడా పెద్ద అగ్నిప్రమాదాలకు దారి తీసే అవకాశముందని హెచ్చరించారు. మంటలు పెట్టిన తర్వాత అవి పూర్తిగా ఆరిపోయే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించాలని కోరారు. పంటలు చేతికొచ్చే ఈ కీలక సమయంలో ఇలాంటి ఘటనలు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, తమ పొలాలు పరిసరాలను కాపాడుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.







# జనాభా దామాషా ప్రకారం స్థానిక, పార్టీ పదవులలో అవకాశాలు కల్పించాలి..

**మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్..**

**సంగారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ సమావేశం..**

**మంత్రులు దామోదర, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్న నీలం**

**పటాన్చెరు, ఏప్రిల్ 25(నినాదం) :** రాబోయే స్థానిక ఎన్నికలు, కాంగ్రెస్ పార్టీ పదవులలో జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని, సామాజిక న్యాయం పాటించినప్పుడే పార్టీకి క్షేత్రస్థాయిలో తిరుగులేని విజయం లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డి పట్టణం లోని రెడ్గ్లాస్ హోటల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో జరిగిన ఈ భేటీలో జిల్లా రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యూహాలపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, ఏ సామాజిక వర్గానికైనా వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల ఆకాంక్షలను గౌరవిస్తూ టికెట్ల పంపిణీ జరగాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు దక్కాలని ఆయన కోరారు. మంత్రులు దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ పార్టీలో వర్గపోరు లేనప్పుడే పార్టీకి లాభం జరుగుతుందని అన్నారు, అందరినీ కలుపుకొని పార్టీని విజయపథంలో నడిపిస్తామని నేతలకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ ఆంజనేయులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు శశికళ యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, టోపాజీ అనంత కిషన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కాట సుధా, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిన్న శాపనార్థాలు నేడు కీర్తికిరీటాలు



**వికారాబాద్, ఏప్రిల్ 25(నినాదం):** తెలంగాణ రోడ్డు రవాణసంస్థ ఆర్టీసీ జె ఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె లో భాగంగా ఉద్యోగులు ప్రభుత్వం పై నిప్పులు చేరిగారు. స్పందించని పక్షంలో జరిగిన పరిణామాలకు శాపనార్థాలు పెట్టారు. ఎట్టకేలకు ప్రభుత్వం దిగివచ్చి మంతనాలు జరదంతో సఫలీకృతమైన ఉద్యోగ సంఘాలు శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో వద్ద ఇరు సంఘాల ఉద్యోగులు సీ ఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వానికి కీర్తి కిరటం పెట్టారు. వేనోళ్ల పొగిడారు. సమ్మె విరమించి విధుల్లో చేరటంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. శనివారం రవాణ వ్యవస్థ ఎప్పటిలాగే కొనసాగింది.

# చలి వేంద్రాన్ని ధ్వంసం చేసిన దుండగులు






**వెల్దుర్తి, ఏప్రిల్ 25 (నినాదం) :** మాసాయిపేట మండలం కెనరా బ్యాంకు వద్ద బిజెపి మండల ఇన్చార్జ్ వంటేరు శ్రీనివాస్ రెడ్డి చలివేంద్రాన్ని నెల రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగింది. కొందరు గుర్తు తెలియని దుండగులు చలివేంద్రాన్ని ధ్వంసం చేశారు. నిందితులను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కెనరా బ్యాంకు వద్ద విచ్చలవిడిగా రాత్రి 7-10 గంటల వరకు మద్యపానం సేవిస్తూ ఉంటారు. గత ఐదు సంవత్సరాల నుండి ఇలా సాగుతుంది. అదేవిధంగా అక్కడ గ్రామపంచాయతీ సిసి కెమెరాలు లేకపోవడం ఆశ్చర్యమేస్తుందని అంటున్నారు. గ్రామంలో 18 కెమెరాలు పాతవి ఉండాలి అవి ఇప్పుడు కనబడడం లేదు. అనంతరం గత వారం రోజుల క్రితం జరిగిన సంఘటన కళ్ళు దుకాణం దగ్గర చనిపోయిన సంఘటన జరిగిన ప్రదేశంలో డిఎస్పి నరేందర్ గౌడ్ చేగుంట ఎస్సై కి మేజర్ సమస్యలు ఎక్కడైతే ఉంటాయో అక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు ఆస్తులు కాపాడడానికి ఎవరికి వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని ఎస్సై ప్రతి ఒక్కరికి నోటీసులు పంపియ్యాలని డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆదేశాలు ఇచ్చారు. ఎందుకు నిర్లక్ష్యం? సీసీ కెమెరాలు ఉంటే ఇలా చేసిన దుండగులను పట్టుకోవచ్చని అంటున్నారు. ఇది ముమ్మాటికీ గిట్టని వారు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బిజెపి వారిది కెనరా బ్యాంక్ దగ్గర ఉండకూడదు అని రాజకీయ కోణంలో కుట్రకు పాల్పడ్డారా? మరేదైనా కారణం ఉందా ? తేలాల్సి ఉంది.

# నిరు పేద కుటుంబాలకు సీఎం సహాయనిది ఆసరా



**మల్కాజిగిరి, ఏప్రిల్ 25( నినాదం) :** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శనివారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం లో మల్కాజిగిరి డివిజన్ భగత్ సింగ్ నగర్, ఓల్డ్ నేరేడ్ మెట్ కి రాకేష్ కుమార్ లకు మంజూరైన రూ. 1లక్ష రూపాయల ఎల్ ఓ సి పత్రాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ తో కలిసి తన చేతులమీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ లక్షలు వ్యయం చేయలేక అవస్థలు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందన్నారు. నిరుపేదల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే కి లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్, నవీన్, జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

## పాంచజన్యం పూరించిన కవిత !

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగుమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

**కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం**
**తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం**
**నా చెమటను చిందించి..పోరాటం చేశా**
**సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు**
**తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు**
**మునుపటి కెసిఆర్.. ఇప్పుడు లేడన్నది సత్యం**
**పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు**
**అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా**
**పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత**




**హైదరాబాద్, ఏప్రిల్25 (నినాదం):** తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా.



పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

### రాష్ట్రంలో కర్కోటకుడి పాలన
### గురుకులాల్లో పిల్లలు చనిపోతున్న పట్టింపేదీ
### సిఎం రేవంత్ పాలనపై కవిత విమర్శలు

**హైదరాబాద్:** ఇది ప్రారంభం మాత్రమే, ఇన్‌ఫ్రంట్ దేరీజ్ క్రొకడైల్ ఫెస్టివల్ అని కొతత్తా టీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర సేనను ప్రకటించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలో ఒక కర్కోటకుడి పాలన నడుస్తోందని.. ఒక రాజకీయ నేతను అలా అనకూడదు.. కానీ, అనాల్సి వస్తుందన్నారు. గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా.. సీఎం మాట్లాడట్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. అందుకే కర్కోటకుడని అంటున్నాం.. ఇప్పుడు మనమే ప్రధాన ప్రతిపక్షం, రెండేళ్ల తర్వాత మనదే అధికారమన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కొత్త పార్టీ పేరు ప్రకటించిన ఆమె రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పాంచజన్యం పేరుతో ఐదు హామీలు ప్రకటించారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపతేం చేస్తూనే ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఫ్రీగా విద్య అందిస్తాం.. ఏ రోగమైనా రానీ, ఏ ఆస్పత్రైనా సరే ఉచితంగా అందిస్తాం.. వ్యవసాయం: రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తాం.. ఉపాధి: రూ.2 లక్షల-రూ.20 కోట్ల వరకు యువతకు రుణాలు..ప్రభుత్వం దా÷-వారానే అందిస్తాం. మొదటి ఏడాదిలోనే సింగిల్ నోటిఫికేషన్‌లో 4 లక్షల ఉద్యోగాలు నియమిస్తాం. ఉద్యమకారుల కు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు ఇస్తాం.. . సామాజిక న్యాయం సాధించాల్సిందే' అని ప్రకటించారు. అనంతరం బీఆర్ఎస్, కేసీఆర్ గురించి కవిత మాట్లాడారు. 'మన కేసీఆర్ అయ్యింటే పాలమూరు ప్రాజెక్టును కట్టించేవారు. మారిన కేసీఆర్ పంజాబ్ వెళ్లారు. జాతీయ పార్టీ పెడతానని చెప్పారు. సింగరేణిలో గనిలో కార్మికుడు చనిపోతే చూసొచ్చే వ్యక్తి. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. కేటీఆర్ మాట్లాడారంటే అనుకోవచ్చు. ఆయనకు రాజకీయం తెలియదు. ఒక కర్కోటకుడి పాలన నడుస్తోంది. ఇళ్లను కూల్చుతుంటే ఆదుకోవాల్సిన అమ్మలాంటి కేసీఆర్ ఎక్కడున్నారు..? మారుతారేమోనని చూశా.. కానీ, నన్నే సస్పెండ్ చేశారు. ఉద్యమకారులను పార్టీ నుంచి బయటకు పంపిన రోజే తాను మాట్లాడాల్సింది. కానీ, మాట్లాడలేదు.. ఇవాళ నాకు అదే జరిగింది. ఉద్యమంలో కొట్టినవారినే తీసుకొచ్చి పట్టం కట్టారు. వాళ్ల అనుచరులు మనవాళ్లను అణగతొక్కారు. ఉద్యమకారులను నామినేటెడ్ పోస్టులు ఇచ్చినా సరిపోయేది. కండువా వేసుకొని అప్పుడు పిచ్చోళ్లలాగా తిరిగాం. ఆ పార్టీలో అమ్మతనం పోయింది, మమకారం పోయింది. అందుకే కేసీఆర్ మన కేసీఆర్ కాదు. మరబొమ్మ అయ్యారు అని కవిత వ్యాఖ్యానించారు.

### గుంటనక్కలు, తోడేళ్ల మధ్య
# కెసిఆర్ బందీ

**మన మనిషి కాదు...మర మనిషిగా మారిన కెసిఆర్**
**గుంటనక్కలు, తోడేళ్ల మధ్య బందీగా కెసిఆర్**
**బిఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది**
**టిఆర్ఎస్ అధినేత్రి కవిత విమర్శలు**



**హైదరాబాద్,ఏప్రిల్25(నినాదం):** గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్ అని కల్వకుంట్ల కవిత అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేన'గా ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో మర్చిపోలేని రోజుగా అభివర్ణించారు. 'నేను అమ్మవారి భక్తురాలిని. నాకు సింగరేణి చాలా ఇష్టం. మీకంటే ఆడబిడ్డలంటే మరింత ఇష్టం. రాష్ట్రంలో అంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20 ఏళ్లుగా తెలంగాణ జాగృతి ఎంతో కీలకంగా పనిచేసింది. బతుకమ్మ పాట వచ్చాక మన సంస్కృతికి ఊపిరి వచ్చింది. ఏమేమి కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో ఆ కలలో నిజం కాలేదు. కేసీఆర్ పాలనలో ఆశించిన ఫలితాలు రాలేదు. బానిస సంకెళ్లు తెగుతాయనుకుంటే రైతులకు బేడీలు ఉద్యమకారులకు కేసులు వచ్చాయి. ఆనాడు పాలించిన కుటుంబంలో నేను ఒకదాన్ని. నాడు జరిగిన తప్పులకు క్షమించమని కోరుతున్నా. తెలంగాణ ప్రజల కలల సాకారం కోసం తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావించింది. రేపటి నుంచి చూస్తారు మా పని ఎలా ఉంటుందో మా పోరాటం ఎలా ఉంటుందో.' అని కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గురించి కవిత సంచలన వ్యాఖ్యల చేశారు. ఆ పార్టీ తెలంగాణ ఆత్మను కోల్పోయిందన్నారు. అమ్మతనంతో పాలన సాగిస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని.. అనేకమంది తెలంగాణ రాష్ట్ర వచ్చిందన్నారు. నీళ్ల కోసం ఒక లక్ష ఇరవై ఒక్క వేల కోట్లు ఖర్చు పెట్టిందని.. 14 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చిందన్నారు. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరన్నారు. ఇప్పుడు కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి అన్నారు. 'ఆ సారు రారు.. గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయి మాట్లాడుతున్నారు. కేటీఆర్‌కు ఏమి తెలియదు కాబట్టి మాట్లాడరు అనుకుందాం. కానీ కేసీఆర్ ఎందుకు మాట్లాడట్లేదు. ఆనాడు టీఆర్ఎస్ కోసం, కేసీఆర్ కోసం కొట్లాడిన వాళ్లకు ఏమి దక్కింది? ఇది మన కేసీఆర్ కాదు.. నేను కాళేశ్వరంలో అవినీతి జరిగిందని చెప్పాను. నన్ను బయటకు పంపి.. పందికొక్కులను పక్కన పెట్టుకున్నారు. ఇప్పుడు మనమే ప్రతిపక్షం అవుతాం. రెండేళ్ల తర్వాత మనమే అధికార పక్షం అవుతాం' అని కవిత వ్యాఖ్యానించారు.

#### ఎంతయినా ఒరిజినల్ ..ఒరిజినలే

కవిత పార్టీపై బీఆర్ఎస్ వ్యంగ్యంగా స్పందించింది. కవిత తన కొత్త పార్టీ పేరును టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన)గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై స్పందించిన బీఆర్ఎస్.. ఎంతైనా ఒరిజినల్ ఒరిజినలే అని సెటైర్ వేసింది. కవిత పార్టీ పేరును కాపీ కొట్టిందని అర్థం వచ్చేలా ట్వీట్ చేసింది. సెటైర్‌గా ఒరిజినల్, డూప్లికేట్ కోల్గేట్, బిస్లెరీ ఫొటోలు షేర్ చేసింది బీఆర్ఎస్. ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే అంటూ బీఆర్ఎస్ పోస్ట్ చేసింది. అయితే టిఆర్ఎస్ అన్న ఒరిజినల్ పార్టీ కూడా ఇప్పుడు తమ వద్ద లేదన్న ఇంగితం కూడా బిఆర్ఎస్ గుర్తించలేదు. ఒరిజినల్ ఉంటే డూప్లికేట్ గుర్తించవచ్చారు. ఒరిజినల్ లేకుండానే బిఆర్ఎస్ విమర్శలు చేస్తోందని కొత్తగా ఏర్పాటైన టిఆర్ఎస్ నేతలు అప్పుడే విమర్శలకు పదను పెట్టారు. అంతేగాదు ఆయన ఫామ్‌హౌజ్నుంచి రారు అని కూడా కెసిఆర్‌పై సెటైలర్లు గుప్పించారు.

# తెలుగువారు గర్వించదగ్గ వాగ్గేయకారుడు శ్యామశాస్త్రి

### నేడు శ్యామశాస్త్రి జయంతి



సంగీత త్రిమూర్తులలో మూడవ వాడైన శ్యామశాస్త్రి (ఏప్రిల్ 26, 1763 - ఫిబ్రవరి 6, 1827) ప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసులు. దాక్షిణాత్య కర్ణాటక సంగీత రత్న త్రయంలో వయసురీత్యా పెద్దవారు శ్యామశాస్త్రి (క్రీ. శ. 1763 -1827). శ్యామ శాస్త్రి కన్నా త్యాగరాజు కొద్దిగా చిన్నవారు (క్రీ.శ.1767-1847). వీరు ఇరువురి కన్నా చిన్నవారు ముత్తుస్వామి దీక్షితులు (క్రీ. శ. 1776-1835). శ్యామశాస్త్రి తండ్రి విశ్వనాథ శాస్త్రి. ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని గిద్దలూరుకు సమీపంలోగల కంభం ప్రాంతీయులు. మహమ్మదీయుల దండయాత్రలకు బెదిరి వారి కుటుంబీకులు 17వ శతాబ్దంలో తమిళనాడుకు వలస వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. శ్యామశాస్త్రి అసలు పేరు వేంకట సుబ్రహ్మణ్యము. అయితే, చిన్నతనంలో ముద్దుపేరుగా శ్యామకృష్ణ గా పిలుస్తూ, ఆ పేరే చివరకు వ్యవహారికంలో సార్థకమైందని ఆయన శిష్యులు పేర్కొంటారు. పుత్రుడు కలుగునని" చెప్పినట్లే ఇతనితల్లి గర్భవతిఅయి క్రీ.శ1763లో చిత్రభాను సంవత్సరంలో మేష రవి కృత్తికా నక్షత్రమునందు శ్రీనగరమను తిరువారూరిలో శ్యామశాస్త్రిలు జన్మించినట్లు పేర్కొంటారు.

తండ్రి విశ్వనాథ శాస్త్రి సంస్కృత, తెలుగు భాషలలో పండితుడు కావడంతో- శ్యామశాస్త్రి చిన్నతనంలో తండ్రి దగ్గరే సంస్కృతాంధ్ర భాషలు అభ్యసించాడు. సంగీతంలో తన మేనమామ దగ్గర స్వరపరిచయం కలిగినా, ఆ పిదప తంజావూరులో 'సంగీత స్వామి' అనబడే ప్రముఖ తెలుగు సంగీత విద్వాంసుని దగ్గర, తంజావూరులోని రాజాస్థానంలో సంగీత విద్వాంసుడైన శ్రీ పచ్చిమిరియము ఆది అప్పయ్య సహకారంతో సంగీత శాస్త్రాలలో మర్మములు ఎన్నో అధ్యయనం చేశాడు.
శ్యామశాస్త్రి రచించిన అనేక కీర్తనలు ఉల్లాసం కలిగించేవి, చక్కని లయ, తాళ ప్రదర్శనలకు అనుగుణంగా ఉండేవి. నాదోపాసన ద్వారా ఆత్మానందం సాధించ వచ్చని ఆయన అభిప్రాయ పడేవారు. శ్యామశాస్త్రి తెలుగు, తమిళ, సంస్కృత భాషలలో అనేక కృతులు, కీర్తనలు రచించినా అధికభాగం తెలుగులోనే వ్రాశారు. అయితే, త్యాగరాజు తన కీర్తననలో భావ రాగలకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా, శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన 'తాళ' రచన చేసినట్లు సంగీతాభిమానులు అంటారు. శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన రచనతోపాటు, ఆయనకు శిష్యులు అధిక సంఖ్యలో లేకపోవడం వల్ల కూడా, ఈయన కీర్తనలు అధిక ప్రాచుర్యం పొందలేదని వారు భావిస్తారు. శ్యామశాస్త్రి రచించిన "ప్రోవవమ్మ" , "మాంజిరాగం" అలాగే 'కల్లడ '(కలగడ ), 'చింతామణి ' రాగాలు, "హిమాద్రిసుతే " అనే కీర్తన, ఒకే స్వరంతో సంస్కృతం,తెలుగు భాషలలో వేరు వేరుగా రాసిన ఆయన కీర్తనలు సంగీత కళాకారు లందరికి సుపరిచతమే.. త్యాగరాజాదులచే కొనియాడ బడిన ఆయన లయజ్ఞానము శ్లాఘనీయమైనది. ఆనంద భైరవి రాగమన్న ఆయనకు చాల యిష్టమని చెప్తారు. ఆయన మదురైకు వెళ్లినపుడు మీనాక్షి దేవిని స్తుతించుచూ తొమ్మిది కృతులు ("నవరత్నమాలిక") గానం చేశాడు.

శ్యామశాస్త్రి ప్రసిద్ధి చెందిన ఆనంద భైరవి, ధన్యాసి, కల్లడ, కళ్యాణి, కాంభోజి, కాపి, చింతామణి వంటి రాగాల్లో కృతులు స్వర పరిచాడు. సంగీత పాఠాల్లో సరళీ స్వరాలు, జంట స్వరాలు, గీతాలు, స్వరజతులు, వర్ణాలు, కృతులు అనేవి ఒక పద్ధతిలో నేర్పుతారు. వీటిలో స్వరజతి రూపకర్త శ్యామశాస్త్రి. తోడి రాగంలో "రావే హిమగిరి కుమారి", భైరవి రాగంలో 'కామాక్షీ అనుదినము'వంటివి కొన్ని ప్రసిద్ధి జెందిన స్వరజతులు.

ఈ స్వరజతులే కాకుండా విలోమ చాపు తాళాన్ని కూడా శ్యామశాస్త్రి బహుళ ప్రాచుర్యం లోకి తెచ్చాడు. సాధారణంగా చాపు తాళం గతి 3 ం 4 పద్ధతిలో ఉంటుంది. ఇలా కాకుండా 4 ం 3 రీతిలో తాళ గతిని మార్చి కొన్ని కీర్తనలు స్వర పరిచాడు. పూర్వి కళ్యాణి రాగంలో 'నిన్ను వినగ మరి', ఫరజ్ రాగంలో 'త్రిలోకమాత నన్ను' అనేవి ఈ విలోమ చాపు తాళంలో ప్రసిద్ధి చెందిన కీర్తనలు.
తంజావూరు జిల్లాలో తిరువాయూరులో ఉన్న కామాక్షి దేవాలయ అర్చకత్వం చేసుకుంటూ, తన గాన కళా పాండిత్యంలో కామాక్షి అమ్మవారి సేవలో, ఆమె సన్నిధానంలోనే ' శ్యామకృష్ణ' అనే ముద్రతో అనేక కీర్తనలు, కృతులు రచించాడయన.

శ్యామశాస్త్రి ఇంటి ఇలవేల్పుగా కామాక్షిదేవిని కీర్తిస్తూ, తమ ఇంటి 'ఆడపడుచుగా' అమ్మవారిని భావిస్తూ -- అపూర్వం, అనన్య సామాన్య కృతులెన్నింటినో శ్యామశాస్త్రి రచించాడని ఆయన శిష్యులు, సంగీత కళారాధకులు పేర్కొంటారు. అందువల్లనే, శ్యామశాస్త్రి తన కీర్తనలలో కొన్నింటిని "శ్యామకృష్ణ - సహోదరి" అని పేర్కొన్నట్లు వారు చెపుతారు.

శ్యామశాస్త్రి కుమారుడు సుబ్బరాయశాస్త్రి కూడా ప్రముఖ వాగ్గేయకారిడిగా ప్రసిద్ధి చెందాడు. శ్రీ అలసూరు కృష్ణయ్య , శ్రీ తలగంబాడి పంచనాదయ్య తదితరులు శ్యామశాస్త్రి శిష్యులలో ప్రముఖులు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**


# ఇండియాలో అంతర్గత వలసలు.... వాటి ప్రభావాలు

ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రజలు చలనం పొందడాన్ని వలస(మైగ్రేషన్) అని పిలుస్తారు. సామాజిక వ్యవస్థలో సామాజిక వ్యవస్థల మధ్య ఏర్పడే ప్రజల భౌతిక చలనమే వలస. వలసకు(మైగ్రేషన్) సంబంధించిన సమాజ శాస్త్రీయ ఆచారాలను నెట్టివేత ఆకర్షణ కారకాలను శ్రామికుల కోసం అంతర్జాతీయంగా ఉన్న డిమాండ్లను జాతీయ సరిహద్దులకు అతీతంగా పెట్టుబడి గా ఉండడానికి ప్రస్తావిస్తాయి. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రజలు వలస పోవడం పరివర్తనకు సంబంధించిన ప్రధాన అంశం .

**దేశంలోని వలస ధోరణిలు:**

వలస అధ్యయనాలలో సామాజిక ఆర్థిక రాజకీయ కారణాల ఆధారంగా ఏర్పడే వలసలను అధ్యయనం చేయడం ముఖ్యమైనది. భారతదేశంలో ఇలాంటి పెద్ద దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఏర్పడే వలసలు సమాజంలోని గతిశీలతత్వాన్ని అర్థం చేసుకోవడానికి బోధపడతాయి. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు అతివేగంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఉత్పత్తి సమాచార సాంకేతిక విజ్ఞానం సేవా రంగాలలో ప్రజల వలస దత్తాంశాలు ఎంతో ప్రాముఖ్యత గలవి. భారతదేశంలోని స్త్రీలు వివాహం తర్వాత వలస పోవడం వల్ల ఎక్కువ మంది స్త్రీలు ప్రవాసులుగా కనిపిస్తారు. ఎన్ఎస్ఎస్ ఓ దత్తాంశం ప్రకారం 91% గ్రామీణ స్త్రీలు 61% నగర స్త్రీలు వివాహం కారణంగా వలస వెళ్లినారు. ప్రవాసులు మూడో వంతు 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత పురుషులలో అత్యధికలు ఉపాధి కోసం వలస వెళ్లిన వారే. 29% గ్రామీణ ప్రవాసులు 56% నగర ప్రవాసులు ఉపాధి కారణాల కోసం వలస వెళ్లినారు. ఎన్ఎస్ఎస్ఓ దత్తాంశాల ప్రకారం గ్రామాలలోని 55% ప్రవాసులో కుటుంబాలు నగరాలలో 67% ప్రవాసన కుటుంబాలు ఉపాధి కోసం వలస వెళ్లిన వారే. ఈ వలస ఎక్కువ కాలానికి తక్కువ కాలానికి సంబంధించింది.
దేశంలో వలస ప్రభావిత రాష్ట్రాలు:
భారతదేశంలోని ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, చత్తీస్గడ్ ఝార్ఖండ్, ఒడిస్సా, ఉత్తరాఖండ్, తమిళనాడు రాష్ట్రాల నుండి చాలామంది వలస వెళుతున్నారు. ఢిల్లీ మహారాష్ట్ర గుజరాత్ హర్యానా పంజాబ్ కర్ణాటక ఉత్తరప్రదేశ్ బీహార్ కేరళ ప్రాంతాలకు వలస వస్తున్నారు.


**ఇంటర్నల్ మైగ్రేషన్:**
ఒకే రాష్ట్రంలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస పోవడాన్ని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి వలస అని రెండు రకాలుగా పరిశీలించవచ్చు. ఒకే రాష్ట్రంలో ఏర్పడే వలస చాలావరకు ఆర్థిక కారణాలు ఆధారంగా ఏర్పడదు. ఈ వలసకు వివాహం ప్రధాన కారణం. ఒకే రాష్ట్రంలో వలస వెళ్లే మగవారిలో సగం మంది ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వలస వెళ్లారు. ఈ గ్రామాల నుండి గ్రామాలకు వలస వెళ్లేవారు చాలావరకు వెనకబడిన రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందినవారు.
**అవుట్ మైగ్రేషన్:**
చాలావరకు అభివృద్ధి చెందని రాష్ట్రాలనే రాజస్థాన్ ఉత్తర్ ప్రదేశ్ బీహార్ ఆంధ్ర ప్రదేశ్ కేరళ నుండి ఏర్పడుతుంది. అభివృద్ధి చెందిన



ప్రాంతాలైన పశ్చిమ బెంగాల్ మహారాష్ట్ర దేశ రాజధాని నగరమైన ఢిల్లీ చండీగఢ్ అండమాన్ నికోబార్ దీవులకు వలస వెళ్లడానికి ప్రయత్నిస్తారు. ప్రాంతాల మధ్య అభివృద్ధిలో గల అసమానతలు వలసకు ప్రధాన కారణం దేశంలోనే ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు అత్యధిక వలసకు లోనవుతున్నాయి. ఢిల్లీ వంటి నగరాలలో అత్యధిక సంఖ్యలో ప్రవాసులు ఉన్నారు.

**వలస నివారణకు ప్రభుత్వ చర్యలు:**
1. ఉపాధి: గ్రామాల నుండి నగర ప్రాంతాలకు చాలామంది ప్రజలు ఉపాధిని వెతుక్కుంటూ వలస వెళ్తున్నారు వీరికి గ్రామాలలోనే ప్రభుత్వం ఉపాధి కల్పిస్తే వలస చాలా వరకు తగ్గుతుంది. 2. విద్య: గ్రామాలలో విద్యా సౌకర్యాలు అంతంత మాత్రమే ఉన్నాయి. ప్రభుత్వం సంకల్పించి ఉన్నత విద్యా అవకాశాలను కల్పిస్తే వలసలను నిరోధించవచ్చు. 3. రక్షణ లేని: ప్రభుత్వం పౌరులకు రక్షణ కల్పించి ఉపాధి హామీ పథకాల వంటి ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా చేపట్టితే వలసల ప్రభావం తగ్గి తద్వారా గ్రామీణ భారతాన్ని నిర్మించుకోవచ్చు.

**పందిరి**
**శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ,**
**ఎంసీజె (జర్నలిజం), పీజీ**
**డీసీజే (జర్నలిజం)**
**ఉస్మానియా యూనివర్సిటీ.**



నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి-మెదక్
ఆదివారం, తెలంగాణ
26 ఏప్రిల్ 2026
www.ninadam.in

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా 17వ వార్డు

### పైప్ లైన్ పనులను ప్రారంభించిన కౌన్సిలర్ వెంకటేష్ నాయక్



**పటాన్చెరు, ఏప్రిల్ 25(నినాదం) :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కౌన్సిలర్ కె. వెంకటేష్ నాయక్ చర్యలు చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఆయన, కాలనీలో కొత్త వాటర్ లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. గత కొంతకాలంగా తాగునీటి సరఫరా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం వాటర్ లైన్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి.
ఈ సందర్భంగా కౌన్సిలర్ కె. వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ...ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం నా బాధ్యత. పనులు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షిస్తూ, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తాను. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని తెలిపారు. స్థానిక ప్రజలు పనులు ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ,వీలైనంత త్వరగా పూర్తి చేసి నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాక సమావేశంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ని గాజులరామారం సర్కిల్ లోని గాజులరామారం, మహాదేవపురం, షాపూర్ నగర్, సురారం డివిజన్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం శనివారం మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ హాజరైనారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలో ముఖ్యమైన రేషన్ కార్డులు, పేదలకు సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని తెలిపారు. రాబోవు గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్ని డివిజన్ల లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు బలంగా పనిచేసే వారికి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం దక్కుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు గాజులరామారం సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హెలెన్ కెల్లర్స్ విద్యా సంస్థల కళాశాలలో రెండు రోజుల పాటు ఆర్ సిఐ,సిఆర్ ప్రోగ్రాం నిర్వహిణ



**మల్కాజిగిరి, ఏప్రిల్ 25 (నినాదం) :** హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆర్ సి ఐ, సి ఆర్ ఈ ప్రోగ్రాం రెండు రోజులు నిర్వహించారు. ఈ వృత్తిలో ఉన్న వారికి రియాబిలిటేషన్ ప్రొఫెషనల్ ఈ పాయింట్ ఆధారంగా ఈ వృత్తిలో నైపుణ్యాన్ని సంపాదించుకొని మళ్ళీ తిరిగి వారు విధుల్లో చాలా యాక్టివ్ గా పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ దాసరి సునీత పాల్గొనగా, గెస్ట్ ఆఫ్ హనర్ గా హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల చైర్మన్ ఉమ్మర్ ఖాన్, డైరెక్టర్ డాక్టర్ ఆర్ముగం లు పాల్గొన్నారు. ఈ సి ఆర్ ఈ ప్రోగ్రాం కి కోఆర్డినేటర్ గా శైలజ, ఈ ప్రోగ్రాం మొత్తానికి వక్తగా డాక్టర్ శశిధర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ స్పెషల్ ఎడ్యుకేషన్ యొక్క ఆవశ్యకత స్పెషల్ చిల్డ్రన్ యందు శ్రద్ధ వారికి కావల్సిన ఏర్పాట్లు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ యొక్క ప్రాముఖ్యత ఎంతో చక్కగా తన కీనోటు ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. అనంతరం పటాన్ ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో దాంట్లో జరుగుతున్న లోటుపాట్లు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును వివరించారు. ఎంతో మంది ప్రఖ్యాత రిసోర్స్ పర్సన్స్ ఈ ఫీల్డ్ లో ఎంతో కాలంగా పనిచేసి ఎంతో అనుభవంతులు ఉండి వారు చక్కని వివరణాత్మకమైన సమాచారాన్ని రిహాబిలిటేషన్ ప్రొఫెషనల్ కి ఈ రెండు రోజులపాటు తెలియజేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ ప్రాంతాల నుంచి పునరావాస వృత్తి నిపుణులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రతి రైతు.. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే. చంద్రకళ




**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 25 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని రైతులందరూ రైతు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి, కే. చంద్రకళ తెలిపారు. మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్ల లోని రైతులు విధిగా ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ ను అగ్రి స్టాక్ (తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ) లో నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఐడీతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి నేరుగా పొందవచ్చని, పత్తి, వరి కొనుగోలు, పంట రుణాలకు ఇది కీలకంగా ఉంటుందన్నారు. బీమా, సబ్సిడీలు, ఇతర పథకాలు వేగంగా అందుతాయని, ప్రభుత్వం అందించే పథకాల పారదర్శకత పెరుగుతుందని చెప్పారు. రిజిస్ట్రేషన్ కు కావాల్సిన పత్రాలు ఆమె సూచించారు వరుసగా రైతులుఆధార్ కార్డు భూమి పట్టాపాస్ బుక్ ఆధార్ కు లింక్ ఐన మొబైల్ నంబర్ (ఓటీపీ కోసం) వెంట తెచ్చుకోవాలన్నారు.ఆయా మండలాల వారీగా రైతులు తమ పరిధిలోని అగ్రికల్చర్ ఏ.ఈ.ఓల వద్ద (రైతు వేదికలలో) లేదా దగ్గర లోని అన్నిమీ–సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ముందుకు రావాలని సూచించారు.

## అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు : అదనపు కలెక్టర్




**కీసర, ఏప్రిల్ 25, (నినాదం) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి శనివారం సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 252లోని నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. అక్రిడిటేషన్ల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలన్నారు.

## బాటసారులు వాహనదారులకు చలివేంద్రాలు ఎంతో దోహదం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.






**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం) :** వేసవిలో వాహనదారులు బాటసారుల దాహార్తి తీర్చుటకు చలివేంద్రాల ఏర్పాటు ఎంతగానో దోహదపడతాయని బి ఆర్ ఎస్ ఎల్ పి విప్, ఎంఎల్ఏ కేపీ వివేకానంద తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం కైసర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద సుంచు సాయినాథ్ యాదవ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో రహదారుల వెంబడి చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో అత్యవసర పరిస్థితుల్లో ఆ రహదారి గుండా వెళ్లే ప్రజల దాహార్తిని తీర్చి వారి ప్రాణాలు నిలబెట్టుటకు ఉపయుక్తంగా ఉంటాయని వివరించారు. దాతలు మరికొంతమంది ముందుకు వచ్చి అవసరమైన రహదారులలో అవసరమైన చోట చదివేంద్రాలను ఏర్పాటు చేయించుటకు ముందుకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో చలివేంద్ర నిర్వాహకులు సుంచు లచ్చయ్య, శ్రీశైలం యాదవ్, కుమార్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కిషోర్ యాదవ్, ఉదయ్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, తెలంగాణ సాయి, మూసాఖాన్, బోయిని మహేష్, చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, సాయిబాబా, అజయ్ గుప్తా, నగేష్, తారా సింగ్, మక్సూద్, మామి, శ్రవణ్, రాములు గౌడ్, నవీన్, హమీద్, రఘు గౌడ్, లక్ష్మణ్, ప్రసాద్, గౌస్, ఆసిఫ్, శివా నాయక్, సాదుల వేణు, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న స్టేట్ ఆడిట్ డైరెక్టర్ నరసింహులు




**కొమురవెల్లి ఏప్రిల్ 25 (నినాదం) :** సిద్దిపేట జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టర్ నరసింహులు శనివారం దర్శించుకున్నారు. వారితో పాటు జాయింట్ డైరెక్టర్ రాములు, మరియు రీజినల్ జాయింట్ డైరెక్టర్ పరుశరాములు కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆడిట్ అధికారి జయశ్రీతో పాటు పలువురు ఆడిట్ విభాగం సిబ్బంది ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు బుద్ధి శ్రీనివాస్, రావుల సుదర్శన్, ఆలయ పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు

## షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, చెక్కులు పంపిణీ



**వెల్దుర్తి , ఏప్రిల్ 25 (నినాదం) :** శనివారం నాడు నర్సాపూర్ లో శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్ లో మెదక్ జిల్లా ఇంచార్జి, మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన లో భాగంగా, మాసాయిపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు తాసిల్దార్ జ్ఞానజ్యోతి, కాంగ్రెస్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరన్న గారి కృష్ణారెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం లో మసాయిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదిరి శ్రీకాంత్ నాగిరెడ్డి, ఆర్ ఐ ధన్సింగ్ , బొమ్మరం సర్పంచ్ మట్టెల రమేష్ , కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ డైరెక్టర్, ఉదండపురం నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ ఉదండపరం నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముక్క దశరథ, సాయి పాల్గొనడం జరిగింది

## మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి



**కొమురవెల్లి, ఏప్రిల్ 25 (నినాదం):** సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి శ్రీనంద దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అర్చకులు, అధికారులు మర్యాదపూర్వకంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆమెకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల న్యాయమూర్తి వి. తరణి , కోర్టు సూపరింటెండెంట్ సుధాకర్ , శ్రీహరి పాల్గొన్నారు. వీరితో పాటు ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, చేర్యాల సి.ఐ రమేష్ మరియు ఇతర ఆలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ఎమ్మెల్యే ఆగ్రహం..

### దుబ్బాకలో అభివృద్ధి ఆలస్యంపై ప్రశ్నలు




**దుబ్బాక, ఏప్రిల్ 25 (నినాదం) :** దుబ్బాక నియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలను అద్దె భవనాల్లో నిర్వహించడం నిలిపివేసి, శాశ్వత భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తోందని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ఇతర నియోజకవర్గాల్లో భవనాలు పూర్తయ్యాయని, అయితే దుబ్బాకలో ఎందుకు ఆలస్యం జరుగుతుందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. శనివారం దుబ్బాక ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు 207 స్మార్ట్‌ఫోన్లు, చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం "బేటి బచావో – బేటి పడావో" "పోషక అభియాన్" పథకాల కింద నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో టీచర్, ఆయా తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. అవసరానికి తగ్గట్లుగా పిల్లలు లేని కేంద్రాలను పునర్వ్యవస్థీకరించాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక కార్యక్రమంలో పాల్గొన్న చేర్వాపూర్‌కు చెందిన అంగన్వాడీ టీచర్ సత్యవతి, తమపై అదనపు పనిభారం పెరుగుతోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎన్నికల విధుల్లో భాగంగా బీఎల్ఓ బాధ్యతలు, అంగన్వాడీ పనులతో పాటు రికార్డుల నిర్వహణ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ అదనపు బాధ్యతల నుంచి ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీడబ్ల్యూ ఓ శారద, ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లయ్య, సూపర్వైజర్ చంద్రకళతో పాటు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే.. ఉన్నత శిఖరాలు అధిరోహిస్తాం

### గిన్నిస్ వరల్డ్ రికార్డు తైక్వాండో పోటీలకు విద్యార్థుల ఎంపిక.

### రన్ వీర్ తైక్వాండో మాస్టర్ రమేష్



**జవహర్ నగర్, ఏప్రిల్ 25 (నినాదం):** గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ తైక్వాండో పోటీలకు రణబీర్ అకాడమీ విద్యార్థులు ఎంపిక ఇవ్వడం అభినందనీయమని మాస్టర్ రమేష్ అన్నారు. హైదరాబాదులోని జయంత్ రెడ్డి ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ ఆధ్వ ర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న పోటీలో కౌకూర్ రన్వీర్ విద్యార్థులు పాల్గొం టున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులను ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. తైక్వాండో ఆత్మ రక్షణకు మానసిక ప్రశాంతతకు నిలయంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. రన్వీర్, శ్రేయస్ లు తైక్వాండో పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. గిన్నిస్ రికార్డులో ఆరు నుండి 60 ఏళ్ల వయసు గల వారు తైక్వాండో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## చౌడాలమ్మ తల్లి దివ్య కటాక్షంతో సస్యశ్యామలం

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**సిద్దిపేట ఏప్రిల్ 25 (నినాదం) :** మండలంలోని వెంకట్రావుపేటలో వెలసినశ్రీ చౌడాలమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవంభక్తి, శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతోంది. వేడుకలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌడాలమ్మ తల్లి కటాక్షంతో ప్రజలందరూరి ధాన్య సంపదతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ తొగుట మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్ లు బండారు కవిత స్వామి గౌడ్, పన్యాల ప్రవీణ్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు పాత్కుల ఎల్లయ్య, నాయకులు బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చిలువెరి మల్లారెడ్డి, వేల్పుల స్వామి, మంగ నర్సింలు, మాదాసు అరుణ్ కుమార్, లక్ష్మారెడ్డి, అశోక్,పులిగారి శివయ్య, పెంటోజీ, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయండి

### జీవో నెంబర్ 252 ప్రకారం నియమ నిబంధనలు పాటించండి

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం



**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 25 (నినాదం):** జిల్లాలో అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, జీవో నెంబర్ 252 ప్రకారం నియమ నిబంధనలు పాటించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం లో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జి ఓ ననుసరించి నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా అక్రిడిటేషన్ కోసం నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు కమిటీ సభ్యులు అక్రిడిటేషన్ ప్రక్రియ గురించి తమ అనుభవాలను పంచుకొని, ఈ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా సాగే విధంగా పలు సూచనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా అదనపు కలెక్టర్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## యామక పత్రాలు అందజేసిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్

### వేదికగా నిలిచిన ఉద్యోగ మిత్ర


### 624 మందికి ఉద్యోగ అవకాశాలు

### ఆనందాన్ని వ్యక్తం చేసిన అభ్యర్థులు

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జాబ్ మేళా

### యువతకు నైపుణ్యాభివృద్ధి




**సిద్ధిపేట, బ్యూరో, నినాదం :** జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా సిద్దిపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ఉద్యోగ మిత్ర మెగా జాబ్ మేళా 2026 శనివారం ఘనంగా ముగిసింది. స్థానిక పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి యువత భారీగా హాజరై అపూర్వ స్పందనను కనబరిచారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 65 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ రంగాల్లో ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక చేశాయి. ఐటి, ఫార్మా, టెక్నికల్, స్కిల్డ్ వర్క్, సేల్స్ & సర్వీసెస్ వంటి విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంచగా, 2000 మందికి పైగా అభ్యర్థులు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ముఖాముఖి ఇంటర్వ్యూల అనంతరం 624 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ నియామక మేళాలో గణనీయ సంఖ్యలో మహిళా అభ్యర్థులు పాల్గొని విజయవంతంగా ఉద్యోగాలను సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పోలీసు శాఖ బాధ్యతలు కేవలం శాంతిభద్రతల పరిరక్షణతో మాత్రమే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సులో భాగస్వామ్యం వహించడం కూడా కర్తవ్యం. యువతను సరైన దిశలో నడిపిస్తూ, వారి భవిష్యత్తుకు దృఢమైన పునాది వేయడం కోసం 'ఉద్యోగ మిత్ర' కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తోందన్నారు. ఒకే రోజు 624 మందికి ఉపాధి అవకాశాలు లభించడం ఎంతో ఆనందదాయకం" అని పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గొప్ప అవకాశాన్ని కల్పించిన సిద్దిపేట పోలీసు యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా యువతలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అవగాహన పెరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఎ.ఆర్) సుభాష్ చంద్రబోస్, ట్రైనీ ఐపిఎస్ ఆయేషా ఫాతిమా, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, కంపెనీ ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీటీఎఫ్ విద్యా సదస్సును

# విజయవంతం చేయండి

**డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి**




**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం):** డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీటీఎఫ్ శాఖలు సంయుక్తంగా ఈ నెల 28 మంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహత్తర విద్యా సదస్సును విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు ఆవాల నరహరి ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రజాసంఘాల నాయకులను కోరారు. శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో విద్యా రంగం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొంటోందని, ప్రభుత్వ విధానాలు, ప్రైవేటీకరణ ప్రభావం, నాణ్యమైన విద్య అందుబాటు వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ అవసరమని తెలిపారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో "తెలంగాణ విద్యా రంగం -- వర్తమానం, భవిష్యత్తు, సవాళ్లు" అనే ప్రధాన అంశంపై ఈ విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న మార్పులు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఉపాధ్యాయుల పాత్ర వంటి అంశాలపై ఈ సదస్సులో విస్తృత చర్చ జరుగుతుందని అన్నారు. ఈ సదస్సుకు వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్. వేణుగోపాల్ ముఖ్య వక్తగా హాజరై ప్రస్తుత విద్యా పరిస్థితులపై విశ్లేషణాత్మకంగా మాట్లాడనున్నారని తెలిపారు. ఆయన ప్రసంగం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యా రంగంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. విద్యా సదస్సు అనంతరం రాజిరెడ్డి గారి అభినందన కార్యక్రమం ఉంటుందని కావున ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ విద్యా సదస్సును విజయవంతం చేయాలని, అలాగే ప్రస్తుత విద్యా పరిస్థితులపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి హేమలత , డీటీఎఫ్ మండల అధ్యక్షులు బి. వేణుగోపాల్, హరీష్‌కుమార్, అనూష, పద్మ, బలరాం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు ప్రారంభం



**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం):** కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొను గోలు ప్రక్రియను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శని వారం ప్రారంభించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి ఆయన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ధాన్యం రాశులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రైతులు మధ్యవర్తులకు పంటను అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్ర యించాలని సూచించారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తూకం, గన్నీ సంచుల సరఫరాలో ఎలాంటి ఆలస్యం లేకుండా చూడాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని సూ చించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి, సరిగా ఎండబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పాపం పండింది.. పసికందు హత్య కేసు మిస్టరీ వీడింది

**జైలుకు తల్లిదండ్రులు, ఆర్ఎంపీ!**

**పరువు పోతుందనే భయంతో కన్నబిడ్డనే కాలువలో పడేసిన తల్లిదండ్రులు**

**శాస్త్రీయ ఆధారాలతోసహా పట్టుకున్న పోలీసులు..**

**అనుమతి లేకుండా మందులిచ్చిన ఆర్ఎంపీ సహా ముగ్గురు నిందితుల అరెస్ట్**

**తల్లిదండ్రులు, ఆర్ఎంపీలకు రిమాండ్**



హుస్నాబాద్ అక్కన్నపేట ఏప్రిల్ 25 (నినాదం ప్రతినిధి):- అక్కన్నపేట పరువు పోతుందనే భయంతో అప్పుడే పుట్టిన శిశువును కాలువలో పడేసి హతమార్చిన ఘటనలో తల్లిదండ్రులతో పాటు వారికి సహకరించిన ఆర్ఎంపీని పోలీసులు అరెస్టు చేశారు. హుస్నాబాద్ ఏసిపి సదానందం తెలిపిన వివరాల ప్రకారం.. గత ఏడాది జూలై 29న అక్కన్నపేట మండలం కేశ నాయక్ తండా శివారులోని వాగులో గుర్తు తెలియని పసికందు మృతదేహం కొట్టుకొచ్చింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కన్నపేట ఎస్ఐ ప్రశాంత్, హుస్నాబాద్ సిఐ శ్రీను లోతుగా విచారణ చేపట్టారు. ఈ విచారణలో కేశ నాయక్ తండాకు చెందిన బానోతు లక్ష్మికి లేటు వయస్సులో గర్భం దాల్చినట్లు తేలింది. అప్పటికే ఆమె కూతుళ్లకు వివాహం కావడంతో, ఈ విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందనే భయంతో దంపతులు అబార్షన్ చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనికోసం కుందానవాని పల్లికి చెందిన ఆర్ఎంపీ వంశీ సహకారంతో మందులు వాడగా, సజీవంగా ఉన్న శిశువు జన్మించింది. శిశువు బ్రతికి ఉంటే విషయం బయటపడుతుందని భావించిన దంపతులు, పసికందును ఇంటి సమీపంలోని నీటి కాలువలో పడేశారు. దీంతో ఆ శిశువు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయిందని శాస్త్రీయ ఆధారాల ద్వారా విచారణలో తేలింది. ఈ దారుణానికి ఒడిగట్టిన తల్లిదండ్రులు బానోతు లక్ష్మి, రాజులతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా మందులు ఇచ్చి వారికి సహకరించిన ఆర్ఎంపీ వంశీని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి వెల్లడించారు. పూర్తి ఆధారాలతో కేసును చేదించిన అక్కన్నపేట ఎస్సై చాతరాజు ప్రశాంత్ ని ఏసిపి సదానందం సీఐ శ్రీనివాస్ అభినందించారు. చట్ట వ్యతిరేకమైన పనులకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసిపి హెచ్చరించారు.

# కరీంనగర్‌లో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనంపై సంబరాలు

**ప్రభుత్వ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**

**కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్**



**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం):** కరీంనగర్ వన్ డిపో వద్ద తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 11 శాతం పీఆర్సీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ నేతృత్వం వహించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అంజన్ కుమార్ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికులకు ఇది చారిత్రక రోజు అని, గతంలో మోసపోయిన కార్మికులకు న్యాయం జరిగిన రోజు అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చొరవ, మంత్రుల సహకారంతో విలీనం, పీఆర్సీ అమలు సాధ్యమైందని చెప్పారు. ప్రభుత్వం ఎప్పుడూ కార్మికుల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి టీఆర్ రెడ్డి మాట్లాడుతూ విలీనం వల్ల ఉద్యోగ భద్రత, పీఆర్సీ వల్ల కుటుంబాలకు స్థిరత్వం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ అహ్మద్, కుంభాల రాజు కుమార్, వీర దేవేందర్, శ్రీరాముల రమేష్, ఇమ్రాన్, గడప శ్రీనివాస్, పెంట శేఖర్, అరుణ్, శ్రీనివాస్ గౌడ్, వసీం తదితర నాయకులు, యూనియన్ ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రసేన

## ఆవిర్భావ సభకు తరలిన నేతలు



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నూతన పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి జమ్మికుంట మండలం నుండి సుమారు 50 మంది కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సేన నాయకులు అంబాల హరీష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు శనివారం మండలంలోని సుమారు 50 మంది కార్యకర్తలు నాయకులతో హైదరాబాద్ మేడ్చల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అంబాల హరీష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మరొక ప్రాంతీయ పార్టీ ఆవిర్భావంతో ప్రజల్లో నూతన ఉత్సాహం మొదలైందని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత అని ఆమె సారథ్యంలో నూతన పార్టీ పురుడు పోసుకోవడం శుభ పరిణామం అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ లో భారీగా చేరికలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## కార్పొరేషన్ కోఆప్షన్

# ఎన్నికల్లో బీజేపీ ఆధిపత్యం

**ఐదు స్థానాలు కైవసం**


**సామాన్య కార్యకర్తలకు ప్రాధాన్యం, చక్రం తిప్పిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, ఏప్రిల్ 25 (నినాదం):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ గణనీయ విజయాన్ని సాధించింది. మొత్తం ఐదు స్థానాలను కైవసం చేసుకొని పార్టీ తన బలాన్ని చాటుకుంది. ఈ ప్రక్రియలో బీఆర్ఎస్‌లో విభేదాలు బయటపడి, నలుగురు కార్పొరేటర్లు బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం కీలకంగా మారింది. మొత్తం 38 మంది సభ్యులు బీజేపీ అభ్యర్థులకు అనుకూలంగా నిలిచారు. ఈ విజయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంతోషం వ్యక్తం చేస్తూ, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకే పదవులు ఇవ్వాలని ఇచ్చిన సూచనలను ఎంపిక కమిటీ సమర్థంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ పార్టీ పోటీకి దూరంగా ఉండగా, బీఆర్ఎస్ ఓటింగ్‌లో బలహీనంగా కనిపించింది. కోఆప్షన్ సభ్యుల ఎంపికలో బీజేపీ సామాన్య కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చింది. మైనార్టీ విభాగంలో దీర్ఘకాలంగా పార్టీకి సేవలందించిన ముజీబ్‌కు అవకాశం కల్పించగా, మరో స్థానంలో సిక్కు సమాజానికి చెందిన బల్బీర్ సింగ్‌ను ఎంపిక చేసింది. అలాగే అత్యంత సాధారణ పరిస్థితుల్లో ఉన్న నందన్ కుమార్‌కు కూడా అవకాశం ఇవ్వడం పార్టీ నిర్ణయానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ఎస్సీ మహిళా విభాగంలో చిగురు వెంకటమ్మకు అవకాశం కల్పించగా, వైశ్య సమాజానికి చెందిన కన్న కృష్ణను ఎంపిక చేసింది. ఈ ఎంపికలు సామాజిక సమతుల్యతను ప్రతిబింబిస్తున్నాయని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మొత్తం మీద కష్టపడిన కార్యకర్తలకు గౌరవం కల్పిస్తూ, విభిన్న వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చిన ఈ నిర్ణయంపై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.

## నగరపాలక సంస్థలో కొత్త

## సహనియామక సభ్యుల ఎంపిక



**కరీంనగర్, ఏప్రిల్ 25 (నినాదం):** కరీంనగర్ నగరపాలక సంస్థలో సహనియామక సభ్యుల ఎంపిక, ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం కార్యాల యం లో నిర్వహించబడింది. వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఐదుగురు సభ్యులు కొత్తగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ఎన్నికల్లో భార తీయ జనతా పార్టీకి చెందిన సభ్యులతో పాటు బీఆర్ఎస్‌కు చెం దిన నలుగురు సభ్యులు మద్దతు తెలపడంతో, ఐదు స్థానాలను బీజేపీ అభ్యర్థులు దక్కిం చుకున్నారు. ఎన్నికైన కన్న కృష్ణ, చిగిరి వెంకటమ్మ, ఎలగందుల నందకుమార్, మైనారిటీ కోటాలో బల్బీర్ సింగ్, అఫీజాబేగం మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి గెలుపు ధృవపత్రాలు అందుకున్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్

# పథకం నిర్వీర్యంపై ఏబీవీపీ ఆగ్రహం

**బకాయిలు విడుదల చేయాలని డిమాండ్**




**హుస్నాబాద్ ఏప్రిల్ 25 (నినాదం ప్రతినిధి);**-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం కరపత్రాలను విడుదల చేసి, ఉద్యమ కార్యాచ రణను ప్రకటించారు. ఈ సంద ర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ చింతల పవన్ కుమార్ మాట్లాడుతూ, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచి తంగా ఉన్నత విద్యను అందిం చాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ విద్యా సంస్థలు గౌరవ హైకోర్టును ఆశ్రయించగా, ఈ పథకం అమలుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం పదే పదే ఆదేశించినా ప్రభుత్వం స్పందించలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే "ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవచ్చు" అనే మధ్యంతర ఉత్తర్వులు వెలువడ్డాయని, ఇది ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పిదమేనని ఆయన మండిపడ్డారు. లక్షలాది మంది పేద విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మా, లా, మెడిసిన్ వంటి కోర్సులు అభ్యసించి దేశ విదేశాల్లో స్థిరపడి తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నారంటే దానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకమే ప్రధాన కారణమని పవన్ కుమార్ గుర్తు చేశారు. ప్రతి ఏడాది సుమారు 14 లక్షల మంది విద్యార్థులు ఈ పథకంపై ఆధారపడి చదువుకుంటున్నారని, ప్రభుత్వం ఇచ్చే హామీతోనే వారు వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందారని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ తీరుతో విద్యార్థి లోకం అయోమయంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 10,000 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకపోగా, ఇప్పుడు ఈ పథకానికే స్వస్తి పలకాలని ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, హుస్నాబాద్ నగర సంయుక్త కార్యదర్శి అంజి, విరాట్, శశి కుమార్, మణికంఠ, పూర్ణచందర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళను వేధించిన వ్యక్తిపై కేసు

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 25 (నినాదం):** భర్త ఉపాధి కోసం గల్ఫ్ లో ఉండగా ఇద్దరు పిల్లలతో గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న ఒంటరి మహిళను ఇంటి పక్కనే ఉన్న ఒక వ్యక్తి తరచూ వేధి స్తున్న వ్యక్తిపై పోలీసు కేసు నమోదు చేశారు బాధితు రాలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల మండలం బాలపల్లి గ్రామానికి చెందిన గుంటి రజని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో గుంటి సతీష్ పై ఫిర్యాదు చేసింది. ఇంటి పక్కనే ఉన్న సతీష్ తన ఇంటిపై ఉన్న రేకులను ధ్వంసం చేయడం, దారికి అడ్డం గా రాళ్లు పెట్టడం లాంటివి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రజని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు రూరల్ పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టి గుంటి సతీష్ అనే వ్యక్తిపై సెక్షన్ 329 (3) 324(3) 351 (2) 292బి ఎన్ కింద కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. సదరు మహిళ ను ఇబ్బంది పెట్టకుండా కట్టుదిట్టం చేసినట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు.

## ఆడపిల్లలకు 'దేవి పుత్రిక ' ప్రారంభం

**-ఆడపిల్ల పట్ల సమాజ దృక్పథ మార్పుకు నూతన ప్రయత్నం**




**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం) :** రోహన్ హాస్పిటల్ ఇన్ఫెర్టిలిటీ సెంటర్ స్థాపించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పత్రికా సమావేశం నిర్వహించి "దేవి పుత్రిక" అనే కొత్త కార్యక్రమాన్ని హాస్పిటల్ యాజమాన్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీమతి ఎ. నీరజ ప్రారంభించగా, గౌరవ అతిథిగా బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్. రావు పాల్గొని ముఖ్య అతి తో కలిసి బ్రోచర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డా. ఎనమల్ల శ్రీదేవి, డా. ఎనమల్ల నరేష్ మాట్లాడుతూ, గత 24 సంవత్సరాలుగా తమపై నమ్మకం ఉంచి ఆదరిస్తున్న రోగులు, శ్రేయోభిలాషులకు సమాజానికి ఉపయోగపడే సేవ చేయాలనే దృఢా సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆడపిల్లలు చదువు, ఉద్యోగం, క్రీడలు వంటి రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నప్పటికీ, ఆడపిల్ల పుట్టినప్పుడు అసంతృప్తి వ్యక్తం చేసే భావజాలం ఇంకా సమాజంలో ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి, ఆడపిల్లల పట్ల గౌరవాన్ని పెంపొందించడానికి "దేవి పుత్రిక" కార్యక్రమం తోడ్పడుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన బాలికల రక్షణ కార్యక్రమాల నుండి ప్రేరణ పొంది, తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు డా ఎనమల్ల శ్రీదేవి నరేష్ వెల్లడించారు.

## కార్మిక హక్కుల కోసం ఐక్యత అవసరం




**మెట్‌పల్లిలో మేడే పోస్టర్ ఆవిష్కరణ**

**మెట్‌పల్లి, ఏప్రిల్ 25 (నినాదం) :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో ఏఐటీయూసీ (అనుబంధ) భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మేడే పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల ప్రతీకగా మేడేకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. కార్మికుల కష్టానికి గౌరవం ఇవ్వాలని, వారి సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కల్పించే చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్‌లు కార్మికుల హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని, కనీస వేతనాలు, భద్రత, సామాజిక భద్రత అంశాల్లో నష్టం కలిగించే ప్రమాదం ఉందని విమర్శించారు. కార్మికులకు పింఛన్, బీమా వంటి సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ, మేడే సందేశాన్ని ప్రతి కార్మికుడికి చేరేలా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సూచించారు. మేడే సందర్భంగా పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏఐ టీయూసీ నాయకులు రామిల్ల రాంబాబు, ఎండి ఉస్మాన్, సమీర్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు గద్దల బాలరాజు, జలంధర్, నాగరాజు, మల్లాపూర్ రాజన్న పాల్గొన్నారు.

# ఆర్టీసీ చరిత్రలో సువర్ణ అధ్యాయం



**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం):** దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను నెరవేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 11 శాతం వేతన సవరణ ప్రకటించడం, ఉద్యోగ సంఘాల ఎన్నికలకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు కార్మికుల దీర్ఘకాల పోరాటానికి ఫలితమని వారు తెలిపారు. గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం కార్యాచరణతో చరిత్ర సృష్టించిందని వారు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ నిర్ణయాలు ఆ దిశగా కీలకమైన అడుగులని వారు స్పష్టం చేశారు.

## లక్కీ రాజేందర్‌కు

## ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం) :** జమ్మికుంట పట్టానికి చెందిన బొంగోని రాజేందర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. జమ్మికుంట పట్టణంలోని వర్తక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన రాజేందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, లక్కీ వైన్స్ రాజేందర్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న బొంగోని రాజేందర్ మృతి బాధాకరమని మద్యం వ్యాపారంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న రాజేందర్ చనిపోయి సంవత్సరకాలం చూస్తుండగానే జరిగిపోయిందని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రాజేందర్ కుటుంబానికి ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజగోపాల్ గౌడ్ కౌన్సిలర్ లు చందా రాజు, చింతల శ్రీనివాస్ దిడ్డి రామ్మోహన్ తోపాటు బొంగోని రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఫీల్డ్ విజిట్‌తో జనగణన శిక్షణకు ఊపు



**మెట్ పల్లి ఏప్రిల్ 25: ( నినాదం):** భారతదేశ జనాభా గణన--2027కు సంబంధించి ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన (హెచ్‌ఎల్‌ఓ--2026) సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమం, మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ విజిట్ చేపట్టి ప్రత్యక్షంగా (లైవ్) శిక్షణ అందించారు. ఫీల్డ్ ట్రైనర్లు నర్సింహాచారి, రాజేందర్‌లు ఇంటింటికి వెళ్లి గణన విధానాన్ని వివరిస్తూ, ఫార్ముల నింపే విధానం, కుటుంబ వివరాల నమోదు, గృహాల వర్గీకరణ వంటి అంశాలను ప్రాక్టికల్‌గా చూపించారు. గణన సమయంలో ఎదురయ్యే సందేహాలకు ఎలా స్పందించాలి, డేటా సేకరణలో ఖచ్చితత్వం ఎలా పాటించాలి అనే విషయాలపై సూపర్వైజర్లకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ గూడూరు తిరుపతి మాట్లాడుతూ జనగణన ద్వారా గ్రామ అభివృద్ధికి అవసరమైన కీలక సమాచారం లభిస్తుందని తెలిపారు. అధికారులు కూడా ప్రతి ఇంటిని కవర్ చేస్తూ ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్రంగా గణన చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఓ గంగారెడ్డి, ఆర్ఐ ఉమేష్ కాంతయ్య, జీపీఓ నాగరాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని శిక్షణను పరిశీలించారు. జనగణన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని అధికారులు హితవు పలికారు.

## అంగరంగ వైభవంగా హిందూ ధర్మ సమ్మేళనం

**జమ్మికుంట ఏప్రిల్ 25 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో హిందూ ధర్మ సమితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హిందూ ధర్మం భారతదేశంలోని ఏకైక ధర్మం హిందూ ధర్మమని ఆ ధర్మానికి కాపాడాడు కోసం కృషి చేస్తున్న ఆర్ఎస్ఎస్ మనం ఎంతో రుణపడి ఉన్నామని వారు అన్నారు. అధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి, కరీంనగర్ విభాగ్ భౌతిక్ ప్రముఖ సామల కిరణ్ జి , సామాజిక సమరసిక వివేకానంద కేంద్ర కార్యకర్త గుండా సుధా శ్రీ, దావులూరు మురళికి ,గందె రఘు, యమసాని సురేష్, దాసరి రవీందర్, సందిరి సారంగపాణి, ఎక్కడి రగోతం రెడ్డి, ఆవాల రాజారెడ్డి పాల్గొన్నారు.

## జమ్మికుంటలో సెన్సెస్-2027 శిక్షణ తరగతులు



**జమ్మికుంట, ఏప్రి ల్ 25 (నినాదం) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెన్సెస్ -2027 గృహ గణన శిక్షణ తరగతులు నిర్వ హిస్తున్నారు. రూరల్ ప్రాంతాలకు చెందిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. మండల విద్యాధికారి హేమలత హాజరై గృహ గణనలో పాటించాల్సిన విధానాలు, ముఖ్య అంశాలపై అవగాహన క ల్పించారు. సెన్సెస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## కోఆప్షన్ సభ్యుడిని సన్మానించిన మిత్రులు



**అమరచింత, ఏప్రిల్ 25, (నినాదం):** అమరచింత మున్సిపల్ కోఆప్షన్ సభ్యునిగా ఎంపికైన . తౌఫిక్ కు శనివారం తోటి పదో తరగతి పూర్వ మిత్రులు సన్మానించారు. 2002- 03 పదవ తరగతి విద్యార్థులు తోటి స్నేహితుడు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యునిగా ఎంపిక కావడంతో శాలువా పూలపాలలతో ఘనంగా సత్కరించారు . మిత్రులతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అవరోధించాలని మిత్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో . పదవ తరగతి మిత్ర బృందం పి అంజి, నబి, బసవరాజ్, యాదగిరి, తౌఫిక్ అశ్వక్, నామాల నరేష్, జాకీర్, సందీప్, రాజేష్, రవిచందర్, మురళి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## కమలాపూర్‌లో రేణుకా ఎల్లమ్మ బోనాలు

**కమలాపూర్ ఏప్రిల్ 25 (నినాదం) :** కమలాపూర్ గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మేడిపల్లి రాంబాబు గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పండుగ ఆదివారం నుండి మంగళవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెరుమాండ్ల గోపాల్ గౌడ్ , కోశాధికారి కునూరు రవి గౌడ్, డైరెక్టర్లు జక్కు రాజు గౌడ్, పరకాల రవీందర్ గౌడ్, పబ్బు ఓదెలు గౌడ్, పెరుమళ్ళ రాజు గౌడ్, పబ్బు బిక్షపతి గౌడ్, జేరిపోతు లక్ష్మణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళికలకు జనగణనే కీలకం



**నూతనకల్,ఏప్రిల్ 25(నినాదం):** దేశభవిష్యత్తు నిర్మాణంలో ప్రగతి ప్రణాళికల అమలుకు జనగణన ఎంతో కీలకమని,ఆ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మార్వో శ్రీనివాస్ రావు, ఎంపీడీవో సునీత అన్నారు. మండల కేంద్రంలో ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లకు రెండో విడత శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ తొలివిడతలో ఇళ్ల జాబితా వివరాలు సేకరించాల్సి ఉంటుందని,పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో సమాచారం సెల్ ఫోన్లలో ప్రత్యేక యాప్ లో నిక్షిప్తం చేయాలని సూచించారు.ఏ సందేహం ఉన్నా శిక్షణలో నివృత్తి చేసుకోవాలని,సర్వే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలన్నారు.మే 11 నుంచి జూన్ 9వ తేదీ వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహ జాబితాలు సేకరించాలని పేర్కొన్నారు.ఎన్యుమరేటర్ల సమాచార సేకరణ ప్రక్రియపై సూపర్ వైజర్ల పర్యవేక్షణ కూడా కీలకమని తెలిపారు.

## బెల్ట్‌షాపులు నిషేదించాలని తీర్మానం



**కమలాపూర్ ఏప్రిల్ 25 (నినాదం):** కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో బెల్ట్ షాపులు నిషేధిస్తూ గ్రామ పంచాయతీ పాలక మండలి ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. శనివారం గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ అధ్యక్షతన జరిగిన సాదారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని తాగునీరు, పారిశుధ్యం సహా పలు సమస్యల పరిష్కారం కోసం చర్చ నిర్వహించారు. పలు అభివృద్ధి పనుల కోసం తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ గ్రామంలో విచ్చల విడిగా బెల్ట్ షాపులు నిర్వహించడం మూలంగా అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగిస్తూ మద్యం సేవించే పేదలపై భారం వేస్తున్నారన్నారు. సమయపాలన లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా మద్యం విక్రయాలు సాగించంతో సులభంగా మద్యం లభించడంతో విచ్చల విడిగా మద్యం సేవించి అనేక మంది రోడ్డు ప్రమాదాల భారిన పడుతున్నారు. బెల్ట్ షాపులతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అబ్కారీ అధికారులు స్పందించి కమలాపూర్ పాలక మండలి తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు


### జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం):** అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం మధ్య సమాచార వారధులుగా పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. 2026--2028 సంవత్సరాలకు చెల్లుబాటు అయ్యే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్వో ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియపై వివరాలు వెల్లడించారు. దరఖాస్తుల పరిశీలనలో సంస్థ గుర్తింపు పత్రం, విద్యార్హతలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు మీడియా ప్రతినిధుల నుంచి 330 ఆన్లైన్ దరఖాస్తులు అందాయని వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని డీపీఆర్వోను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీపీఆర్వో శీలం శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాణ్యమైన దర్యాప్తుతోనే బాధితులకు తక్షణ న్యాయం

### మిస్సింగ్ కేసులపై దృష్టి పెట్టి పురోగతి సాధించాలి
### విధుల్లో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశించారు. శనివారం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు,. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు నిలపాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్-ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహించినట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి

### జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య



**కాటారం, ఏప్రిల్ 25(నినాదం):** వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్థానిక జడ్పి హెచ్ఎస్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. నిత్యజీవిత ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అలాగే క్రీడలు ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతను పెంచి, జట్టు భావనను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను పొందే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఉపసర్పంచ్ కొండగొర్ల బాణయ్య, ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, గంటా దేవదాస్, కుమ్మరి రమేష్, ఆత్మకూర్ కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్, గజ్జల కిషోర్, మారపాక రాజేంద్రప్రసాద్, డాక్టర్ లింగమూర్తి, సమ్మిరెడ్డి, పూర్ణచందర్ రావు, ఉపాధ్యాయులు అశోక్, నాగరాజు, పిఈటీలు లక్ష్మణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఉంటాయి

### • ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ ఏప్రిల్ 25 (నినాదం) :** అవంతిపురం వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు ఎప్పుడు సాయ సహకారాలు ఉంటాయని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారంమండలం అవంతిపురం గ్రామంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అర్చకులు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డాక్టర్ శరత్ బాబు, జయశంకర్, రామ్మూర్తి , బొప్పన రామకోటేశ్వర్ , శ్రీనివాస్, డాక్టర్ ప్రశాంత్ , సత్యనారాయణ , రామచంద్ర ప్రసాద్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన సెన్సస్ రెండవదశ శిక్షణ



**మహాముత్తారం, ఏప్రిల్ 25(నినాదం):** మహాముత్తారం మండలంలో త్వరలో జరిగే ఇండ్ల గణనలో ఎంపిక చేయబడిన ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్ ల మూడు రోజుల రెండవ విడత శిక్షణ శనివారంతో ముగిసింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ జనాభా గణన కమిషనర్ ఆదేశం మేరకు మే 11 నుండి జూన్ 9 వరకు జరగబోయే ఇండ్ల జాబితా ఇండ్ల గణన కార్యక్రమం దేశ ప్రజల ప్రయోజనం కోసం వివిధ సంక్షేమ పథకాల ప్రణాళికల రూపకల్పన కోసం మూల సమాచారాన్ని జనాభా గణన అందిస్తుందన్నారు. జనాభా గణన ద్వారా సేకరించిన సమాచార ఆధారంగా పార్లమెంటరీ అసెంబ్లీ నియోజకవర్గాలు పంచాయతీలు ఇతర స్థానిక సంస్థల సరిహద్దులు సీట్ల సంఖ్య నిర్ణయిస్తాయని తెలిపారు. మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను త్వరలో జరగబోయే ఇండ్ల జన గణన లో ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్స్ అంకిత భావంతో పని చేయాలని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న పూర్తి సమాచారాన్ని ఇండ్ల జాబితా ఇండ్ల గణన కార్యక్రమాన్ని మండలం లో పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఆయన కోరారు. సూపర్ వైజర్స్ ఎన్యుమరేటర్స్ తమకు కేటాయించిన బ్లాక్స్ లో ఏ ఒక్క గణన గృహంను వదిలిపెట్ట కూడదని మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు. అందరికి జనగణన బ్యాగ్ కిట్టు లను అందచేశారు ఈ సందర్భంగా మూడు రోజుల పాటు ఫీల్డ్ ట్రైనర్లుగా కామిడి సతీష్ రెడ్డి, పి రాధా కిష్ణ వ్యవహరించారు. కాగా అన్ని అంశాల మీద మూడు రోజుల శిక్షణ ని ఇచ్చి విజయ వంతం చేసిన ఫీల్డ్ ట్రైనర్స్ రాధ క్రిష్ణ,కామిడి సతీష్ రెడ్డి లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మధుకర్ ,మహేష్ మల్లయ్య సూపర్వైజర్స్, ఎన్యుమరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం



**నూతనకల్, ఏప్రిల్ 25 (నినాదం) :** ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న వసతుల గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలుపుతూ ప్రచారం కార్యక్రమాలని నిర్వహిస్తున్నాడు.మండల పరిధికి చెందిన ఎర్రపహడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డి ప్రైవేటు వద్దు ప్రభుత్వ బడి ముద్దు అని నినాదంతో చేతులో మైక్ పట్టుకొని ఇంటింటికి వెళ్లి అభ్యర్థిస్తున్నాడు.వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా తమ పాఠశాల విద్యార్థులతో ప్రైవేట్ స్కూల్ పిల్లలు తెలుగు,ఇంగ్లీష్,మ్యాథ్స్ లో పోటీ పడాలనీ పిలుపునిచ్చారు.లేదంటే వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.వినూత్న రీతి ప్రచారాన్ని చూసిన గ్రామస్తులు ప్రైవేటు పాఠశాలకు ఏ రకంగా తీసిపోదని కొనియాడారు.

## చెక్ డ్యాముల ద్వారా భూగర్భజలాల పునర్వ్యవస్థీకరణ

### కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం):** చెక్‌డ్యామ్‌లలో పేరుకుపోయిన ఇసుకను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు భూగర్భ జలాల పునర్వ్యవ స్థీకరణకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలి పారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మల్హర్‌రావు మండలంలోని వివిధ చెక్‌డ్యామ్‌లలోని ఇసుకను డీ-సిల్టింగ్ ద్వారా తొలగించే అంశాలపై విస్తృతంగా చర్చించారు. వల్లంకుంట గ్రామం వద్ద అడవిసోమనపల్లి చెక్‌డ్యామ్, మల్లారం గ్రామంలోని చిన్న ఓదెల చెక్‌డ్యామ్, తాడిచెర్ల గ్రామంలోని గోపాల్‌పూర్ మరియు ఖమ్మంపల్లి చెక్‌డ్యామ్‌లలో ఇసుక తొలగింపుపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే, ఇసుక తవ్వకాల ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని, అక్రమ రవాణా నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఏడీ జయరాజ్, డిపిఓ శ్రీలత, పెద్దపల్లి టిజిఎండిసి పిఓ విష్ణు వర్ధన్, ఇరిగేషన్ డీఈఈ రమేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ వినీత్, ఎన్విరాన్మెంటల్ ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నాం

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్




**మిర్యాలగూడ ఏప్రిల్ 25( నినాదం):** పురపాలక సంఘం మిర్యాలగూడ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కమిషనర్ జై శ్రీనివాస్ అన్నారు . శనివారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నగర అభివృద్ధికి అవసరమైన ఆదాయ వనరులను బలోపేతం చేయడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.ట్రేడ్ లైసెన్సుల విషయమై, నగరంలోని అన్ని వ్యాపార సంస్థలు, వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్సుల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి లైసెన్సులను తప్పనిసరిగా రీన్యువల్ చేసుకోవాలని అన్నారు. ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమని, అటువంటి వ్యాపారాలపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఆస్తిపన్ను ప్రభుత్వం ప్రకటించిన 5% రిబేట్ అవకాశాన్ని వినియోగించుకొని, నగరంలోని అన్ని ఆస్తి యజమానులు తమ పన్ను బకాయిలను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ కార్యాలయానికి వచ్చి ఆస్తి పన్ను చెల్లిస్తున్న సీనియర్ సిటిజన్లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### తెడ్ల శ్రీకాంత్



**మిర్యాలగూడ ఏప్రిల్ 25 (నినాదం):** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం రెవెన్యూ గ్రామ పరిధిలోని జంకు తండ సర్వేనెంబర్ 50లో గల భూమిలో 14 గుంటల భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పట్టాదారుడు తెడ్ల శ్రీకాంత్ అధికారులను కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ తమకు నాయనమ్మ తెడ్ల సక్కుబాయి(వారసత్వం)గా రెండు ఎకరాల భూమి ఉండగా ఒక ఎకరం భూమిని 2013 లో విక్రయించడం జరిగిందన్నారు. మరో ఎకరం భూమి తన పేరు మీద ఉన్నదని, ఆ ఎకరం భూమి లో జంకు తండా చెందిన ఎక్సైజ్ శాఖ ఉన్నత ఉద్యోగి తో పాటు వాళ్ల అన్నదమ్ములు ధనావత్ మంగ్య, మోతిలాల్, ఫకీరా, సైదా,రామారావు, రాంబాబు లు అక్రమంగా 14 గుంటల భూమిని ఆక్రమించుకొని గడ్డి వాము వేశారన్నారు. తన భూమిలో గడ్డివాము ఎందుకు వేశారని వెళ్లి అడగగా తనకు బెదిరిస్తున్నారని, వారి వద్ద భూమి సంబంధించిన ఎలాంటి ఆధారాలు, కాగితాలు లేవన్నారు. బోగస్ పత్రాలను సృష్టించి తన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. భూమిని ఆక్రమించుకున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్, మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. భూమి ఆక్రమించుకున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని కోరారు.

## మరమ్మతు పనులను వేగవంతం చేయండి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ ఏప్రిల్ 25 (నినాదం) :** డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమ్మత్తు పనులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూఅతి త్వరలో లబ్దిదారులకు ఇళ్లను పంపిణీ చేయడం జరుగుతుంది.కావున పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలి అని రోడ్లు, తాగునీరు, ఎలక్ట్రిసిటీ లాంటి మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా పనులు పూర్తిచేయాలి అని సూచించారు. పనులను అధికారులు ప్రతిరోజు పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్అండ్‌బి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనకు ప్రతిఒక్కరూ సహకరించాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం):** జనగణన-2027 ప్రక్రియలో భాగంగా, ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) విధానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి . చంద్రశేఖర్ కోరారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో స్వీయ జనగణన ప్రక్రియ 26 ఏప్రిల్ 2026 నుండి 10 మే 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని, జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తున్నదని మొదటి విడత మే 11 నుండి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్ ఉంటుందని, ఫిబ్రవరి 9, 2027 నుండి ఫిబ్రవరి 28, 2027 వరకు జనగణన ఉంటుందని తెలిపారు. జనగణన ప్రక్రియలో భాగంగా ముఖ్యమైన స్వీయగ గణనలో అందరూ భాగస్వాములు కావాలని,?ప్రజలు తమ వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ఎస్ ఈ,సెంసస్ .గవర్నమెంట్ .ఇన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు 15 నుండి 20 నిమిషాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని, నమోదు పూర్తయ్యాక మొబైల్ లేదా ఇమెయిల్‌కు ఒక రాజు ID వస్తుందని,? తర్వాత దశలో ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ SE ID చూపిస్తే నమోదు ధృవీకరణ పూర్తవుతుందని తెలిపారు. నల్గొండ జిల్లాలో 5 లక్షల 3 వేల గృహాలు ఉన్నాయని, 3729 హౌసింగ్ బ్లాక్ లను, 479 సర్కిల్లను ఏర్పాటు చేయడం జరిగిందని, 3179 గణకులను 5031 మంది సూపర్వైజర్లను, 41 మంది చార్జి అధికారులను నియమించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహిస్తున్న ఈ జనగణన పూర్తిగా డిజిటల్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విడత నిర్వహించే జనగణమనలో కులం వివరాలను కూడా నమోదు చేయడం జరుగుతుందని, జనగణనకు సంబంధించి నాలుగు విడతల శిక్షణ నిర్వహించాల్సి ఉండగా, ఇదివరకే రెండు విడతలు పూర్తి చేశామని ,ఏప్రిల్ 27 నుండి మూడో విడత శిక్షణ ఇవ్వనున్నామని వెల్లడించారు. స్వీయగణనపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలని, దీనివల్ల రాష్ట్ర, జాతీయ స్థాయిలో రూపొందించే పథకాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు, హాజరయ్యారు.

## లింగబాచ్య గుడి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన



**మిర్యాలగూడ, ఏప్రిల్ 25 (నినాదం):** గిరిజనులు ఆరాధ్యంగా పూజించే లింగ బాచ్య గుడి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణ సమీపంలోని ప్రకాష్ నగర్ లో గల లింగాబాచ్య దేవాలయం వద్ద నిర్మాణ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటురంగారెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, గుంటూరు జిల్లాలకు చెందిన పూజారులు దేవాలయ నిర్మాణంలో కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. దేవాలయ నిర్మాణం శంకుస్థాపనను వచ్చే నెలలో చేయనున్నట్లు పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణానికి భక్తులు ఉదారంగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని కమిటీ సభ్యులు విన్నవించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆంగోతు చక్రి నాయక్,మాజీ కౌన్సిలర్లు భీమ్లా నాయక్, సాంబ నాయక్ ,మాంగ్యానాయక్,మాలోతు దశరథ నాయక్,పాండు నాయక్, శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్,బిచ్చు నాయక్,జనార్దన్ నాయక్,ఎర్ర నాయక్,భగవాన్ నాయక్, శ్రీరాములు ,శ్రీను, జంగయ్య,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించి పూజలు నిర్వహించారు.



# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

**రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి**

**న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ**

**ఖమ్మం ప్రతినిధి,(రాయిగూడెం) ఏప్రిల్ 25 (నినాదం )**

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.



**పారదర్శక పాలన - ప్రజల ముంగిటకే యంత్రాంగం**

గతంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం జరిగే ప్రక్రియ. మీ కష్టాలను వినే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**క్లస్టర్ల వారీగా.. క్షుణ్ణంగా పరిష్కారం**

ప్రజా దర్బార్‌ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్‌రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్‌లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి**

"రాజకీయాలు ఎన్నికల వరకే. గెలిచిన తర్వాత ప్రభుత్వం అందరిది. అడిగిన పని న్యాయమైనదైతే, ప్రజలకు ఉపయోగపడేదైతే తప్పకుండా పూర్తి చేస్తాం" అని మంత్రి వివరించారు. ఈ నియోజకవర్గంలో చేస్తున్న ఈ ప్రయోగం రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయడానికి ఒక నమూనాగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

**శాఖల వారీగా సమీక్షలు**

ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి సమస్యలను పారదర్శకంగా, వడివడిగా పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజల ఆశీస్సులే నా బలం**

"మీరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి నన్ను గెలిపించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ కష్టాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అసాధ్యమైన హామీలు నేను ఇవ్వను కానీ.. మీరు అడిగే సమస్య న్యాయమైనదైతే దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.



# రైతు కష్టాలు నాకు తెలుసు..

**ట్రాక్టర్ స్టీరింగ్ చేబట్టి.. దుక్కి దున్నిన మంత్రి జూపల్లి**

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 25 ( నినాదం)**

ఆరుగాలం కష్టం చేసి పంట పండించే రైతుల కష్టాలు తనకు తెలుసని రాష్ట్ర పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం పొలం బాట పట్టారు. ఖరీఫ్ సీజన్ ముంగిట, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో రైతు అవతారమెత్తి సాగు పనులకు శ్రీకారం చుట్టారు. స్వయంగా ట్రాక్టర్‌ను నడుపుతూ పొలాన్ని దున్ని, విత్తనాలు వేసేందుకు నేలను సిద్ధం చేశారు. రైతుల కష్టాలు తనకు తెలుసని, రైతు దేశానికి వెన్నెముక అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. సేద్యాన్ని లాభసాటిగా మార్చే సమగ్ర వ్యవసాయ విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యత కల్పిస్తుంది

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం)**




నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిజామాబాద్ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, యోగా వంటి విభిన్న క్రీడల్లో ఏప్రిల్ 20 నుండి 28 వరకు జరగనున్న ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, సిపి సాయి చైతన్యతో కలిసి షబ్బీర్ ఆలీ వెలిగించి పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో షబ్బీర్ ఆలీ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రత్యేకంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి లీగ్ పోటీలు ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని షబ్బీర్ అలీ వివరించారు. ఈ యూనివర్సిటీ ద్వారా రాష్ట్రంలోని క్రీడాకారులకు శాస్త్రీయ శిక్షణ, ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే ప్రతి జిల్లాలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ, స్టేడియాలు, కోచింగ్ సెంటర్లు, జిమ్నేషియంలను అభివృద్ధి చేస్తోందని చెప్పారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తును భద్రపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డాక్టర్ కవిత, తెయూ పాలక మండలి సభ్యులు రజనీకాంత్, సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు రజనీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులను అభినందిస్తూ, క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# మహాత్ముని బిడ్డవా..?
# మరమనిషి బిడ్డవా?

**కెసిఆర్ లేకుంటే నీ ఉనికి ఎక్కడిది..?**

**మర మనిషి మాటను కవిత ఉప సంహరించుకోవాలి**

**రాష్ట్రానికి పట్టిన పీడ, శనిని తొలగించేందుకు ఉద్యమించాలని హితవు**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 25 నినాదం**

కుటుంబ సభ్యురాలిగానే కాకుండా, ఉద్యమ నేత అయిన కెసిఆర్ ను మర మనిషి అనటం కల్వకుంట్ల కవితకు సరికాదని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. శనివారం జగిత్యాల పట్టణంలోని ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ కవిత పార్టీ ఏర్పాటు సందర్భంగా కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె తప్పుడు ఆలోచనలకు నిదర్శనం అన్నారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ ఎవరైనా ఏర్పాటు చేయవచ్చు అన్నారు. రాష్ట్ర సాధకున్ని పట్టుకొని మర మనిషి అంటే మీ ఉనికి ఎక్కడిదో సమాధానం చెప్పాలి అన్నారు. ఎవరైనా రాజకీయ పార్టీ పెడితే ప్రభుత్వం పై విమర్శలు చేస్తారు కానీ ప్రతిపక్షం పై విమర్శలు చేయడం చూస్తుంటే నువ్వు రేవంత్ రెడ్డికి బీ టీం లాగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు.బీ ఆర్ ఎస్ తో విభేదాలు రావొచ్చు..కానీగత వాస్తవాలను విస్మరించడం సరైంది కాదన్నారు.కేసీఆర్ కు హృదయం లేకుంటే ఇవాళ తెలంగాణ రాష్ట్రం లేదన్నారు.కేవలం కేసీఆర్ ను దోషిగా ఎత్తి చూపే ప్రయత్నంలో భాగంగా రెండు పిల్లర్లు కుంగితే మరమత్తులు



చేయకుండా ప్రభుత్వం కాలయాపన కాలయాపన చేస్తుందన్నారు.

**కవిత ఐదు ప్రకటించారు ప్రత్యేకత ఏముంది..?**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కేసీఆర్ విద్యకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు.ఉచిత విద్యా కల్పించేందుకు ఫీజు రీయింబర్స్మెంట్, బలహీన వర్గాలకు, మైనారిటీలకు ఎస్సీ, ఎస్టీలకు గురుకులాల ఏర్పాటు చేశారు.ఓవర్సీస్ స్కాలర్షిప్ అందించారన్నారు.మన ఊరు మన బడి రూపొందించి ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన చేపట్టారన్నారు.ప్రతి జిల్లా కో మెడికల్ కళాశాల ఏర్పాటుతో పాటు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేశారన్నారు.

**కవిత మీరు కొత్తగా ఏం చెప్పారు..?**

కొత్తగా పార్టీ ఆవిర్భావం చేసినప్పుడు ప్రజలకు నువ్వు చేసే మేలేంటో జెండా ఇంటూ ఎజెండా ఏంటో కొంతమేరకైనా స్పష్టత ఇవ్వాలి అన్నారు. అలాంటివి ఏమీ లేకుండా ప్రతిపక్షం పై విమర్శలు చేయడం కోసమే పార్టీ పెట్టావని జీవన్ రెడ్డి విమర్శించారు.
రైతు బంధు పేరిట ఎవరైనా ఉచితంగా పెట్టుబడి సాయం అందజేస్తామని ఊహించ లేదు. రైతు కుటుంబాల్లో రైతు బీమా తో ఆత్మస్థైర్యం నింపారరన్నారు కేసీఆర్ తో కల్సి ప్రయాణం చేసి, ఆయన ఉద్యమ స్ఫూర్తి తో నాయకురాలిగా ఎదిగి, తప్పు పట్టడం సరికాదన్నారు

**ఇదేనా మీ సామాజిక న్యాయం..?**

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అధికార పార్టీ పై నీ లక్ష్యం ఉండాల్సి ఉండగా..పక్క పార్టీ పై లక్ష్యం ఉంటుందా..అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ ప్రతి ఉద్యమ కార్యాచరణ కేసీఆర్ సూచన కు అనుగుణంగా జరుగుతున్నదన్నారు. కేసీఆర్ సూచనల మేరకు కేటీ ఆర్, హరీష్ రావు, బీ ఆర్ ఎస్ నాయకులు అందరూ హైడ్రా ను నిలువరించేందుకు కృషి చేస్తున్నారన్నారు.పొంగులేటి రాఘవ ఆక్రమణలు నిలువరించేలా ఒక్క మాటా మాట్లాడినవా అని కవితను నిలదీశారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి రైతు భరోసా 15 వేలు అందిస్తామని, తులం బంగారం ఇస్తామని,అమలు చేయడం లేదు వీటి గురించి ఎందుకు మాట్లాడలేదు అన్నారు.తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్, మర మనిషి అనే మాట సరైంది కాదు.. ఉప సంహరించుకుంటే మీకు గౌరవం ఉంటుంది అని కవితకు జీవన్ రెడ్డి హితవు పలికారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సల్మాన్ మూవీకి స్పిరిట్ పోటీ కానుందా?




బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ కు ప్రస్తుతం కాలం కలిసిరావడం లేదు. ఒకప్పుడు బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సల్మాన్‌ఖాన్, 2016లో వచ్చిన 'సుల్తాన్' సినిమా తర్వాత మళ్ళీ ఆ స్థాయి బ్లాక్ బస్టర్‌ను చూడలేదు. భారీ అంచనాల మధ్య వచ్చిన 'టైగర్ 3, సికిందర్' సినిమాలు కూడా ప్రేక్షకులను నిరాశపరిచాయి. ఈ ఏడాది రిలీజ్ కావాల్సిన 'మాతృభూమి' సినిమాపై పెద్దగా అంచనాలు లేవు. దీంతో సల్మాన్ మార్కెట్ పడిపోతుందా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇలాంటి తరుణంలో టాలీవుడ్ సెన్సేషనల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు రంగంలోకి దిగారు. ఎంతో కాలంగా బాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలనుకున్న దిల్ రాజు ఈ సారి దర్శకుడు వంశీ పైడిపల్లిని రంగంలోకి దించి ఒక పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం, షూటింగ్ కూడా శరవేగంగా జరుపుకుంటోంది. ఈ సినిమాతోనైనా సల్మాన్ బాక్సాఫీస్ వద్ద తన పూర్వ వైభవాన్ని పొందుతారని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, ఇక్కడే ఒక పెద్ద ట్విస్ట్ ఉంది..! సల్మాన్ ఖాన్‌కు ఈద్ అంటే చాలా సెంటిమెంట్. ప్రతి ఏటా తన సినిమాను ఆ పండుగకే రిలీజ్ చేస్తారు. రాబోయే ఏడాది కూడా మార్చి 9 లేదా 10 తేదీల్లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. చాలా మందికి తెలిసిన విషయం ఏంటంటే.. అంతకంటే ముందే, అంటే మార్చి 5న పాన్ ఇండియా వైడ్ ఒక భారీ తుపాను రాబోతోంది. అదే.. సందీప్ రెడ్డి వంగా, రెబల్ స్టార్ ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్న



'స్పిరిట్' యానిమల్' తర్వాత సందీప్ వంగా నుంచి వస్తున్న సినిమా కావడంతో పాటు, ఇప్పటికే విడుదలైన ఆడియో టీజర్, ఫస్ట్ లుక పోస్టర్ 'స్పిరిట్'పై అంచనాలను భారీగా పెంచేశాయి. వచ్చే ఏడాది అందరికన్నా ముందే సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయడంతో మిగతా హీరోలు తమ సినిమాలను వాయిదా వేసుకుంటారు. కానీ, సల్మాన్ ఖాన్ మాత్రం పక్కాగా అదే వారంలో బరిలోకి దిగుతున్నారు. 'స్పిరిట్' రిలీజ్ అయిన కేవలం 5 రోజుల గ్యాప్‌లోనే సల్మాన్ సినిమా రావడం ఇప్పుడు హాట్ టాపిక అయింది. ఈ 5 రోజుల గ్యాప్ అనేది రెండు సినిమాలపై ప్రభావం చూపుతుంది.

NINADAM CINEMA




# గాయపడ్డ సింహంలో పులిహోర పాట

'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు తరుణ్ భాస్కర్. ఆయన.. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి నాయకానాయికలుగా నటించిన ఈ సినిమాని కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కించారు. పవన్ సాదినేని సమర్పణలో సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. ఈ చిత్రం మే 1న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. 'ప్రేమకి పులిహోర కలిపామా.. ఇలాగ రాచేసి.. పెళ్లికి రూటే వేశామా.. మరోటి జతచేసి' అంటూ సరదాగా సాగిన ఈ పాటకు స్వీకర్ అగస్తీ స్వరాలతో పాటు సాహిత్యమందించారు. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ఇందులో తరుణ్ – మానసల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఓ ట్రెండీ కథతో రూపొందిన సినిమా. దీనికి సూర్య ప్రకాశ్ జోస్యుల కథ అందించగా.. విద్యా సాగర్ చింత ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.





# మెక్సికోలో వారణాసి సందడి

**భారతీయ పురాణగాథలకు యాక్షన్ మేళవింపు.. రాజమౌళి వీడియో వైరల్**

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బ్జడెట్ చిత్రం 'వారణాసి'. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను , ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త



మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షఉట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దాదాపు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న 'వారణాసి' మూవీ ఇప్పుడు ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ ప్రాజెక్టగా నిలిచింది. ఈ సినిమా గురించి వచ్చే చిన్న వార్త అయినా సోషల్ మీడియాను ఊపేస్తోంది. నిర్మాతలలో ఒకరైన ఎస్.ఎస్. కార్తికేయ ఈ ఈవెంట్‌కు హాజరై, అక్కడ వారణాసికి సంబంధించిన ఒక స్పెషల్ 'ప్రీ గ్లింప్స్'ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజమౌళి పంపిన వీడియో మెసేజ్ ఇప్పుడు గ్లోబల్ వైడ్‌గా వైరల్ అవుతోంది.

# సతీ లీలావతిగా వస్తున్న లావణ్య త్రిపాఠి

టాలీవుడ్ ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి మళ్లీ సినిమాలతో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. చాలాకాలం తర్వాత ఆమె నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మెగా హీరో వరుణ్ తేజ్‌తో వివాహం, అనంతరం ఓ బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత విడుదల అవుతున్న ఈ సినిమా కావడంతో అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ చిత్రంపై మంచి బజ్ క్రియేట్ అయింది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో, దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మించిన ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి)' వంటి యూత్‌ఫుల్ చిత్రాలతో గుర్తింపు పొందిన ఆయన, ఈసారి ఒక రొమాంటిక రిలేషన్‌షిప్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. లావణ్య త్రిపాఠి సరసన దేవ్ మోహన్ హీరోగా నటించగా, వీరిద్దరూ భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ సినిమా కుటుంబ బంధాలు, దాంపత్య జీవితం, వాటిలో వచ్చే సంఘర్షణలను వినోదాత్మకంగా చూపించనుందని నిర్మాత నాగవె ాహన తెలిపారు. హాస్యం, భావోద్వేగాలు కలగలిసిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'యూ' సర్టిఫికేట్‌ను పొందింది. మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. తాజాగా విడుదల చేసిన పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు నరేష్ వీకే, కమేడియన్ సప్తగిరి, తమిళ హాస్యనటుడు వీటీవీ గణేష్, రాజేంద్రన్, జాఫర్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787